


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

యువగళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ శ్రేణులన్నీ చురుగ్గా పాల్గొనాలి. ప్రభుత్వ, ప్రజావ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో పోరాటం ముమ్మరం చేయాలి. పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH

# సజావుగా సాగనివ్వరా


## యువగళం పాదయాత్రపై డిజిపీకి వర్ల రామయ్య లేఖ

టిడిపి యువనేత లోకేశ్ యువగళం పాదయాత్ర సక్రమంగా సజావుగా, జరిగేలా చూడాలన్న ఆలోచన పోలీస్ శాఖకు ఏ కోశానాలేనట్టుందని, ముఖ్యమంత్రి తండ్రి రాజశేఖర్ రెడ్డి, చెల్లి షర్మిల, ఆయన పాదయాత్రలు చేసినప్పుడు పోలీస్ శాఖ ఇలానే వ్యవహరిం చిందా అని టిడిపి పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య నిలదీశారు. బుధవారం మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. '27వ తేదీన ఉదయం 11.03 నిమిషాలకు టీడీపీ యువనేత, జాతీయప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ తన 400రోజుల పాదయాత్ర ప్రారంభించబోతున్నారు. ఇంతవరకు కూడా పోలీస్ వ్యవస్థ పాదయాత్రపై సరైన ధ్యాసపెట్టి, సజావుగా, ఏ ఇబ్బందులు లేకుండా జరిగేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.తాను ఈ నెల 9న లోకేశ్ పాదయాత్రపై డీజీపీకి లేఖ రాశానని, 11 రోజుల తర్వాత మరలా రిమైండర్ పంపానని అన్నారు. దానిపై డీజ పీ కొన్ని వింతప్రశ్నలు అడుగుతూ, తనకు లేఖ రాశారని పాదయాత్రలో ఎంత మంది లోకేశ్‌ను కలుస్తారని ఎలా చెప్పగలమని అన్నారు. ప్రభుత్వ బాధితులు ఎక్కడికక్కడ లోకేశ్‌ను కలిసి వారి బాధలు చెప్పుకుంటారని, పాదయాత్రపై బ్రిటీష్ వారుకూడా అమలు చేయని నిబంధనలు ఎందుకు పెడుతున్నారని తాను డీజీపీకి 21న తిరిగి లేఖ రాశానని, దీనిపై డీజీపీ నేటికీ కిమ్మనలేదని పేర్కొన్నారు. పాదయాత్రలో అన్నీ



నిర్వాహకులే చేసుకుంటే, లక్షల జీతాలు తీసుకునే పోలీసులేం చేస్తారని ప్రశ్నించారు. పలమనేరు లోకల్ సబ్ డివిజనల్ ఆఫీసర్ ఎన్.సుధాకర్ రెడ్డి తన ఏరియాలో పాదయాత్ర జరిగే మూడురోజులకు అనుమతిస్తూ దాదాపు 15 కండిషన్లు పెట్టాడని, అవన్నీ సుధాకర్ రెడ్డి పెట్టిన కండిషన్లీ అన్నీ హాస్యాస్పదంగా ఉన్నాయని, పాదయాత్ర చేసేవారు అంబులెన్సులు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు అంబులెన్సులు ఆయనే పెట్టుకున్నాడా డీజీపీ? యూనిఫామ్డ్ వాలంటీర్లు ఉండాలని, వారే రోప్ పార్టీగా వ్యవహరించాలని కూడా సుధాకర్ రెడ్డి చెప్పారు. రోప్ పార్టీని ఎవరు పెట్టాలి.. ప్రజల్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత పోలీసుల కు లేదా? రోప్ పార్టీలో తెల్ల బనియన్, ఖాకీ ప్యాంట్ వేసుకున్న రిజర్వ్ పోలీసులు ఉంటారు. వారికి బదులుగా రోప్ పార్టీని నిర్వాహకులు

తరువాయి 2లో




## యువగళం పాదయాత్రకు బయలుదేరిన లోకేష్



### హైదరాబాద్‌లో టిడిపి శ్రేణులు భారీ ర్యాలీ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర కోసం బుధవారం బయలుదేరారు. హైదరాబాద్ లోని తన నివాసం నుంచి బయలుదేరిన లోకేష్ కు టిడిపి శ్రేణులు అపూర్వ రీతిలో స్వాగతం పలికాయి. భారీ ర్యాలీగా ఎన్టీఆర్ ఘాట్ కు చేరుకున్నారు. ఎన్టీఆర్ కు నివాళి అర్పించిన అనంతరం శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకొని, కడప వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కడప విమానాశ్రయంలో లోకేష్‌కు ఘనస్వాగతం

తరువాయి 2లో

ఓటమి భయంతోనే యువగళంకు ఆంక్షలు: యనమల

10లో

జగన్‌కు బుద్ధి చెప్పేందుకు దళితులంతా సిద్ధం: రామాంజనేయులు



# నిరుద్యోగులకు సిఎం క్షమాపణ చెప్పాలి

- తెలుగు యువత డిమాండ్
- గుంటూరులో ఉపాధి కార్యాలయం ఎదుట పశువులతో నిరసన



ఉద్యోగాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి యువతకు క్షమాపణ చెప్పి, నిరుద్యోగ భృతి పథకాన్ని పునరుద్ధరించాలని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ధ్వజమెత్తారు. తెలుగుదేశం హయాంలోనే యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలతోపాటు 6 లక్షల మంది నిరుద్యోగులకు యువనేస్తాం ద్వారా నిరుద్యోగ భృతి ఇచ్చారని, వైసిపి పెయిడ్ ఆర్టిస్టుల డ్రామాలు ఆపాలని కోరారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేని ముఖ్యమంత్రి వెంటనే జాబుక్యాలెండర్ ప్రకటించాలన్నారు. గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో గుంటూరులోని గుజ్జనగుండ్ల కరెంటు ఆఫీస్ వద్దనుండి జిల్లా ఉపాధి కార్యాలయం వరకు వినూత్న రీతిలో పట్టభద్రుల కోటు ధరించి గేదెలు కాసుకుంటూ భారీగా ప్రదర్శనగా తరలివచ్చి ఉపాధికార్యాలయం బయట కట్టేసి శుభ్రం చేసి దాన వేసి నిరసన తెలియజేసారు. అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.

తరువాయి 2లో

చైతన్యరథం

https://www.telugudesam.org/




# నిరుద్యోగులకు సిఎం క్షమాపణ చెప్పాలి




(మొదటిపేజి తరువాయి)

ప్రదర్శనగా తరలివచ్చి ఉపాధికార్యాలయం బైట కట్టేసి శుభ్రం చేసి దాన వేసి నిరసన తెలియజేసిన అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు.

గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ గత టిడిపి పాలనలో 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించడమే కాక 13.5లక్షల కోట్ల పెట్టుబడులతో 34 లక్షల మంది యువతకు ఉపాధి ఉద్యోగాలకు ప్రణాళికలు సిద్ధం చేసింది.

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకు రాకపోగా కమీషన్ల కోసం ఉన్న కంపెనీలను తరిమేసి 34 లక్షల మంది యువత భవిష్యత్తును నాశనం చేసింది అని తెలియజేశారు. వేలాది మంది కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగింది వాళ్ళ కుటుంబాలు రోడ్లపై పడేసిన చరిత్ర వైసిపి ప్రభుత్వందే అని అన్నారు. తెలుగుదేశం హయాంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో 6 లక్షల పై చిలుకు నిరుద్యోగులకు నెల నెలా ఆసరాగా 2 వేలరూపాయలు ముఖ్యమంత్రి యువనేస్తం పేరిట నిరుద్యోగభృతి ఇస్తే వైకాపా పెయిడ్ ఆర్టిస్టులు సోషల్ మీడియాలో అసత్య ప్రసారం చేయటం దుర్మార్గం. ప్రతియేటా జాబు క్యాలెండరు మెగా డీఎస్సీలు ఇస్తామని ఉద్యోగాల విప్లవం అంటూ అధికారంలోకి రాగానే 2.30 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి యువతను మోసం చేసిన ముఖ్యమంత్రి వెంటనే రాష్ట్ర యువతకు ముక్కుని నెలకు రాసి క్షమాపణలు చెప్పి నాలుగేళ్ళ నిరుద్యోగ భృతిని ఇవ్వాలని డిమాండ్ చేసారు. యువనేత నారాలోకేష్ చేపట్టబోతున్న "యువగళం" పాదయాత్రకు రాష్ట్రంలో నిరుద్యోగ యువత విద్యార్థి లోకం తమ సమ్యస్యలతో స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారని. దగాపడ్డ నిరుద్యోగ యువత విద్యార్థి లోకానికి భవిష్యత్ పై భరోసా కల్పించేందుకే లోకేష్ పాదయాత్రగా ప్రజల్లోకి రాబోతున్నారని అన్నారు.

రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర తొలిగేత ఉపాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి చేతిలో మోసపోయిన అంధ్ర రాష్ట్ర నిరుద్యోగ యువతకు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఈ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండ కడుతూ వారికి న్యాయం జరిగే వరకూ ఆంధ్ర రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కల్పించే వరకు నారా లోకేష్ గారు పోరాడడానికి నడుంబిగించారు కాబట్టి ఆయనకి బిసి ఎస్సి ఎస్టి మైనార్టీలు అందరం మద్దతు ఇచ్చి ఈ రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎన్టీయూసీ రాష్ట్ర గౌరవ అద్యక్షులు గుంటుపల్లి శేషగిరిరావు ,జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కురంగి అనిల్ ,జిల్లా బి సి సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఐటీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి బేతమాల మని ,రాష్ట్ర కార్యదర్శి పంచుమర్తి శేషు ,టీఎన్టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మదమంచి శ్రీనివాస్,రాష్ట్ర కార్యదర్శి నిరీక్షణ రావు, జిల్లా ఉపాధ్యక్షులు దొంత నాగగౌడ్,రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి కే ఎం హుస్సేన్ , 39వ డివిజన్ అధ్యక్షులు సింగంశెట్టి వీరయ్య, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్, ప్రచార కార్యదర్శి చెరుకుపల్లి నాగరాజు,కార్యదర్శులు ఈదర త్రినాద్,మాచవరపు దాసు ,మేడికొండూరు మండల తెలుగుయువత అద్యక్షులు మానుకొండ బ్రమ్మాజి. తెలుగుయువత నాయకులు షేక్ రఫీ,షేక్ బషీర్,తెలుగుమహిళా నాయకురాలు దొంత సుశీలా గౌడ్,లామ్ నవమి,డివిజన్ తెలుగుయువత అధ్యక్షులు బాజీ,నూకయ్య,ఎస్సి సెల్ నాయకులు ఇత్తడి పున్నారావు, బండ్లమూడి మధు,దివ్యంగుల విభాగం రాష్ట్ర కార్యదర్శి నంబూరి శ్రీనివాస రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చౌదరి శ్రీనివాస్ ,కేశవ్,శివ తదితరులు పాల్గున్నారు.

# యువగళం పాదయాత్రకు బయలుదేరిన లోకేష్

(మొదటిపేజి తరువాయి)

లభించింది. విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీగా కడపగడప లోని దేవాలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం కడపలోని అమీన్ పీర్ దర్గా కు చేరుకొని ఛాదర్ సమర్పించారు. అనంతరం చర్చిలో ప్రార్థనలు నిర్వహించి తిరుమల బయలుదేరి వెళ్లారు.



# సజావుగా సాగనివ్వరా

(మొదటిపేజి తరువాయి)

పెట్టకోవాలా? కొత్తగా నిబంధనలు ఏమైనా మార్చారా అని ప్రశ్నించారు. ఉన్నాయని, పాదయాత్ర వేసేవారు అంబులెన్సులు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. జగన్ పాదయాత్ర చేసినప్పుడు అంబులెన్సులు ఆయనే పెట్టుకున్నాడా డీజీపీ? యూనిఫామ్డ్ వాలంటీర్లు ఉండాలని, వారే రోప్ పార్టీగా వ్యవహరించాలని కూడా సుధాకర్ రెడ్డి చెప్పారు. రోప్ పార్టీని ఎవరు పెట్టాలి, ప్రజల్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? రోప్ పార్టీలో తెల్ల బనియన్, ఖాకీ ప్యాంట్ వేసుకున్న రిజర్వ్ పోలీసులు ఉంటారని, వారికి బదులుగా రోప్ పార్టీని నిర్వాహకులు పెట్టకోవాలా? కొత్తగా నిబంధనలు ఏమైనా మార్చారా అని ప్రశ్నించారు. రోప్ పార్టీని ఎవరు పెట్టాలి.. ప్రజల్ని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత పోలీసులకు లేదా? రోప్ పార్టీలో తెల్ల బనియన్, ఖాకీ ప్యాంట్ వేసుకున్న రిజర్వ్ పోలీసులు ఉంటారు. వారికి బదులుగా రోప్ పార్టీని నిర్వాహకులు పెట్టకోవాలా? కొత్తగా నిబంధనలు ఏమైనా మార్చారా ఏమిటి? పాదయాత్రలో ఎవరికీ చీమకుట్ట కుండా చూడాల్సింది నిర్వాహకులేనట మరి లక్షల జీతాలు తీసుకుంటున్న మీరేం చేస్తారని ఆయన ప్రశ్నించారు. చెప్పిన దానికంటే జనం ఒక్కరుకూడా ఎక్కువ రాకూడదా? సౌండ్ సిస్టమ్‌లో సింగిల్ మైక్ మాత్రమే పెట్టాలా. జగన్ పాదయాత్రలో సింగిల్ మైకే పెట్టారా? తన పాదయాత్రలో జగన్ మూడు పెద్దపెద్ద సౌండ్ వెహికల్స్ పెట్టారని. ఆ విషయం ఇప్పుడున్న డీజీపీకి తెలియదా? అని ప్రశ్నించారు. పాదయాత్రలో ఎవరిని కలుస్తారో ముందే చెప్పాలా? మరీ ముఖ్యంగా 5.30 గంటలకే పాదయాత్ర ముగించాలా? అసలు ప్రజలు వారి పనులు ముగించుకొని రోడ్లపైకి వచ్చేదే 5.30తర్వాత కదా అని డిజీపీని ఉద్దేశిస్తూ అన్నారు. ఇవా మీరు పెట్టే నిబంధనలు? ట్రాఫిక్ రెగ్యులేషన్, క్రౌడ్ కంట్రోల్, శాంతిభద్రతల నిర్వహణ, అంబులెన్సుల ఉపయోగం, ఫైర్ సర్వీసుల వినియోగం అన్నీ పాదయాత్ర నిర్వాహకులే చేస్తే, మరి పోలీసులు, ప్రభుత్వం చేసేదేంటి అని ప్రశ్నించారు. డీఎస్పీ సుధాకర్ రెడ్డి పాదయాత్రకు 3రోజులు అనుమతిస్తే, మరలా మరో డీఎస్పీ అనుమతితో యాత్రచేయాలా? ఇలా 400రోజుల పాదయాత్రలో 120 మంది డీఎస్పీలను పర్మిషన్ కోసం దేబిరించాలా? పాదయాత్రకు అనుమతి ఉందో లేదో అనే అనుమానం కలిగించాలనే కదా, మీరు ఇలాంటి నిబంధనలు పెట్టారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి, షర్మిల పాదయాత్ర చేసినప్పుడు ఇలాంటి నిబంధనలే ఉన్నాయా జగన్, చంద్రబాబునాయుడు పాదయాత్ర చేసినప్పుడు కూడా ఇన్ని నిబంధనలు, ఆంక్షలు లేవే? మరి లోకేశ్ పాదయాత్రకే ఎందుకిన్ని నిబంధనలు.. ఆంక్షలు పెడుతున్నారని అన్నారు. ఆ కుర్రాణ్ణి చూసి ముఖ్యమంత్రి ఎందుకంతలా వణికిపోతున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. పోలీస్ శాఖను రాజేంద్రనాథ్ రెడ్డే నడిపితే, గత డీజీ సాంబశివరావు ఇచ్చిన ప్రొసీడింగ్సే ఇచ్చేవారని అన్నారు. జగన్ పాదయాత్రకు సంబంధించి అప్పటి డీజీపీ ఇచ్చిన ప్రొసీడింగ్స్‌లో అన్ని ప్రాంతాల పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు పాదయాత్రకు అవసరమైన అన్ని భద్రతాచర్యలు చేపట్టాలని చెప్పారు. గతంలో డీజీగా ఉన్న సాంబశివరావు ఇచ్చిన పర్మిషన్ మాదిరే, పాదయాత్ర మొత్తానికి మీరెందుకు పర్మిషన్ ఇవ్వలేకపోతున్నారని ప్రశ్నించారు. రాజేంద్రనాథ్ రెడ్డి? పోలీస్ శాఖను డీజీపీనే నడిపితే, గతంలో డీజీపీగా ఉన్న సాంబశివరావు ఇచ్చిన ఆర్డర్సే ఇచ్చేవాడు. పాదయాత్రలో లోకేశ్ తొలిఅడుగు పడేసమయానికి డీజీపీ అన్నీ క్లియర్ చేయాలి. చిత్తూరు ఎస్పీ లోకేశ్ పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేవంటున్నాడు.. మరి డీఎస్పీ సుధాకర్ రెడ్డి పెట్టిన నిబంధనలేంటి? శాంతిభద్రతలు కాపాడటం, ట్రాఫిక్ రూల్స్ అమలు వంటివి పోలీసులకు పట్టడంలేదు. ఎంతసేపూ లోకేశ్ పాదయాత్రను భగ్నం చేయాలన్నదే వారి లక్ష్యం? మరలా డీజీపీకి లేఖ రాస్తున్నాను. లోకేశ్ పాద యాత్ర సజావుగా, ఇబ్బందులు లేకుండా జరిగేలా చూడాలని అన్నిజిల్లాల ఎస్పీలు, కమిషనర్లకు ఆదేశాలివ్వాలని కోరుతున్నా, స్థానిక డీఎస్పీ సుధాకర్ రెడ్డి పెట్టిన చిత్రవిచిత్ర నిబంధనలపై సమీక్ష చేయాలని ఎస్పీని కోరుతున్నా, ఎల్లుండి ఉదయం 11.03 నిమిషాలకు పాదయాత్రలో లోకేశ్ తొలి అడుగు పడేసమయానికి డీజీపీ మొత్తం క్లియర్ చేయాలి. పాదయాత్రకు సంబంధించి ఇచ్చే నిబంధనలన్నీ చట్టపరంగా ఉండాలని డీజీపీకి చెబుతున్నాం. పోలీస్ శాఖ అన్నివర్గాలను ఒకేరీతిగా చూడాలి. అధికారపార్టీని ఒకరీతిగా, ప్రతి పక్షాన్ని మరోరీతిగా చూస్తే భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకుంటారని" రామయ్య హెచ్చరించారు.



ఓటమి భయంతోనే జగన్ ప్రభుత్వం నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు ఆంక్షలు, ఆటంకాలు సృష్టిస్తోంది. ప్రభంజనంతో జగన్ అవినీతి కోటలు బద్దలవుతాయి.

- గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే, విశాఖ నార్త్

## ధాన్యం కొనుగోలు నిలిపివేతతో రైతుల ఇక్కట్లు



ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం నిలిపివేయడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగు రైతు సంఘం అధ్యక్షులు గురాన శ్రీరామ్మూర్తి విమర్శించారు. జియ్యమ్మవలస మండలంలోని చినమేరంగిలో ధాన్యం రైతులు పండగ ముందే అమ్మకానికి సిద్ధం చేశారని సేకరణ నిలిపివేయడంతో ఎక్కడ ధాన్యం అక్కడే ఉండిపోయాయని అన్నారు. వెంటనే ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## కల్వర్టు నిర్మించాలని కోరుతూ రైతుల ఆందోళన

కల్వర్టును నిర్మించాలని రైతులు ఆందోళన చేపట్టారు. గుంట్యాడ మండలం వసంత-ముతండ్రాంగి సరిహద్దులో గ్రీన్ ఫీల్డ్ రహదారి పోరాట కమిటీ కో కన్వీనర్ గులిపిల్లి గంగు నాయుడు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కల్వర్టు ఏర్పాటు చేస్తామని చెప్పి, ఇప్పుడు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మేరకు గ్రామస్తులు రోడ్డు పనులను అడ్డుకున్నారు. రైతులు అక్కడే టెంట్లు వేసుకుని వంటవార్పు కార్యక్రమాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27 నుంచి నిర్వహించనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని విజయ నగరం పార్లమెంటరీ టిడిపి మహిళ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి ఆధ్వర్యంలో రామతీర్థంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం మెట్ల వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టారు. ఈ సందర్భంగా వనజాక్షి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు కలగకుండా విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

## ఆడిటోరియం అందుబాటులోకి తేవాలి

కళపై విశ్వసనీయత, కళాకారులపై అభిమానం నగర ఎమ్మెల్యేకి ఉంటే గాజువాక నియోజకవర్గ 73వ వార్డు పరిధి ఓపెన్ ఆడిటోరియాన్ని తక్షణమే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నాటి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ చొరవతో రూ.2కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఆడిటోరియం పై వైసీపీ ప్రభుత్వం చిన్న చూపు చూడడం దారుణం అనీ తెలుగుయువత అధ్యక్షులు బాలూ నాయుడు విమర్శలు చేశారు.

# యువగళం పాదయాత్రను అడ్డుకోలేరు



పలాస టిడిపి కార్యాలయంలో తెలుగు యువత అధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకాలు, నిరుద్యోగులు పెరిగి పోయారని, ఉద్యోగులు సైతం మంచి నాయకత్వం కల్గిన వ్యక్తి కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. ఈ తరుణంలో చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అన్ని వర్గాల ప్రజల బాగోగులు కోసం పరితపించే చంద్రబాబు ముఖ్యమంత్రిని చేయాలని రాష్ట్ర ప్రజల అందరిని ఏకం చేయడం కోసం పాదయాత్రకు సిద్ధం అయ్యారన్నారు. ఈ పాదయాత్రను అడ్డుకోవడానికి అధికారపార్టీ అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని, అర్ధరాత్రి జీవో జారీ చేయడం, న్యాయస్థానంలో మొట్టికాయలు వేయించుకోవడం వైసీపీ ప్రభుత్వానికి అలవాటైపోయిందని అన్నారు. యువగళం పాదయాత్ర ఎవరు అడ్డు వచ్చిన ఆగేది లేదని తొక్కుంటుపోతారని వారు స్పష్టం చేశారు. వజ్రపుకొత్తూరు మండలం తెలుగు యువత బుల్లోజు శశిభూషణరావు, మరడ దుర్యోధన, ముడిమించి నవీన్ యాదవ్ , సివంగి వాసు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి పూజలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీన ప్రారంభించనున్న యువగళం పాదయాత్ర కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ గజపతినగరంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గల గణేష్ ఆలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ 400 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు జరిపారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. 400 రోజులు పాదయాత్ర దిగ్విజయంగా జరిగేలా భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లెంక చిన్నం నాయుడు, లెంక సత్యనారాయణ, కర్రి సత్యనారా యణ పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మత్తు ఇంజెక్షన్ల స్వాధీనం



వన్‌టౌన్ పరిధిలో భారీగా మత్తు ఇంజెక్షన్లు రాకెట్‌ను టాస్క్‌ఫోర్సు పోలీసులు ఛేదించారు. జాలారిపేటలో మత్తు ఇంజెక్షన్లు రాకెట్‌ను గుట్టురట్టు చేశారు. మత్తు ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ఒకరిని అదుపులో తీసుకుని విచారించారు. అతని నుంచి 490 మత్తు ఇంజెక్షన్లు స్వాధీనం చేసుకున్నారు. వీటి ధర సుమారు లక్ష రూపాయలు ఉండవచ్చని పోలీసులు తెలిపారు. అనుమతులు లేకుండా కొనుగోలు చేసిన ఇంజక్షన్ 490 అంపిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారంతో పక్కా వ్యూహంతో విశాఖ జాలారి పేటలో నిందితుడితో పాటు మత్తు రెడ్‌ఆఫ్ ఇంజక్షన్లు సరఫరా చేస్తున్న వారిని కూడా అరెస్ట్ చేశామని వన్ టౌన్ పోలీసులు తెలిపారు. గుండు ఉమామహేశ్వర రావు (పూర్ణ మార్కెట్), మహేష్‌లను అరెస్టు చేశారు.

## దేశపాత్రుని పాలెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'



జివియంసి 79 వ వార్డు దేశపాత్రునిపాలెం అశోక్ నగర్ కాలనీలో ఇదేంకర్మ మన రాష్ట్రానికి చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆ వార్డ్ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పాల్గొని స్థానిక సమస్యలు అడిగితెలుసుకున్నారు. ప్రధాన సమస్యలు వీధిలైట్లు, మంచినీటి సమస్యలు ఉన్నాయని స్థానికులు తెలిపారు. అతి త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నాయకుడు వార్డ్ అధ్యక్షులుమచ్చ శివ కుమార్, కరణం అప్పారావు , జాజుల చిన్నరావు కరణం సత్తిబాబు పాల్గొన్నారు.

## డిసెంబరుకు విస్తరణ పూర్తి

ఈ ఏడాది డిసెంబర్ నాటికి హెచ్ పీసీఎల్ విస్తరణ పూర్తవుతుంది. ఇది పూర్తయితే ఇతర రిఫైనరీలపై 15 శాతం ఆధార పడడం తగ్గుతుంది. దీంతో హెచ్‌పీసీఎల్ మరింత ఆర్థికంగా బలపడనుంది. ఇప్పటే దేశవ్యాప్తంగా హెచ్‌పీసీఎల్ పెట్రో ఉత్పత్తులలో భారీ నెట్‌వర్క్ కలిగి ఉంది. ఈ ఏడాది విశాఖపట్నం రిఫైనరీ విస్తరణ పూర్తయిన తర్వాత హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ రవాణా ఇంధనాల సరఫరా కోసం ఇతర రిఫైనర్లపై ఆధారపడటం 15% తగ్గడం ఖాయమని హెచ్‌పిసిఎల్ ఛైర్మన్ పుష్ప్ కుమార్ జోషి తెలిపారు. జూన్ నాటికి విశాఖ పట్నం రిఫైనరీ సామర్థ్యం ఏడాదికి 8. 5 మిలి యన్ టన్నుల నుంచి 15 మిలియన్ టన్నులకు పెరుగుతుందని పేర్కొన్నారు.



చైతన్యరథం
https://www.telugudesam.org/

# గోదావరి



వైసిపి పాలనలో అభివృద్ధి పాతాళంలోకి వెళ్లింది. ప్రజా సమస్యలు గాలికి వదిలేశారు. ఇదేమిటని ప్రశ్నిస్తే, దాడులు, అరెస్టులు, కేసులు. త్వరలో ప్రజలే గుణపాఠం చెబుతారు.
-నిమ్మకాలయ చినరాజప్ప, పెద్దాపురం ఎమ్మెల్యే

## లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలి



కామవరపుకోట నుంచి ద్వారకా తిరుమల పాదయాత్రకు మద్దతుగా డిడిపి నేతలు, కార్యకర్తల బైక్ ర్యాలీ

### వైసిపి మోసాలు చెబుతారనే భయం

సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు చేసిన మోసాలను టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో బయటపెడతారన్న భయంతోనే బ్రిటీష్ జీవోలను అమలుచేస్తున్నారని తుని టీడీపీ ఇన్‌చార్జి యనమల కృష్ణుడు పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేస్తున్న డొల్ల పరిపాలనను ప్రజలకు తెలిసిపోతుందన్న భయంతోనే పాదయాత్రపై ఆంక్షలు విధిస్తున్నారన్నారు. తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు యనమల శివరామకృష్ణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మళ్ల గణేష్, బాలాజీ, భాస్కర్, పాల్గొన్నారు.

### లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయండి

నిరుద్యోగ యువతకు భరోసా కోసం నారా లోకేష్ యువగళం పేరుతో కుప్పం నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారని, విజయవంతం చేయాలని టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికీ మీ అనంతలక్ష్మి, ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం పండూరులో నిర్వహించారు. టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాసబాబు, వాసిరెడ్డి ఏసుదాసుల ఆధ్వర్యాన కార్పొరేషన్ 50వ డివిజన్‌లో ఇదేం కర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా రచ్చబండ నిర్వహించారు. కార్యక్రమంలో బావిశెట్టి శ్రీను, కె. వీరబాబు, కె. రమణ, నందిపాటి సత్తిబాబు, బొజ్జా భవాని, రాందేవు సీతయ్యదొర, తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి



కాకినాడ 23వ డివిజన్‌లో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో వనమాడి కొండబాబు, పార్టీ నేతలు, కార్యకర్తలు

కాకినాడ పట్టణం 23వ డివిజనలో వైసిపి దుర్మార్గ పాలనలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ, వైసిపి అరాచకాలపై మండిపడ్డారు. డివిజన్‌లో ప్రజల సమస్యలను తెలుసు కున్నారు. అనంతరం ఇదేమి ఖర్మ బ్రాహ్మణులకు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అధ్యక్షులు వేమూరి ఆనందసూర్య తదితరులు పాల్గొన్నారు.

# వైసిపిలో వణుకు!

- అర్థంలేని నిబంధనలతో యువగళంను ఆపలేరు
- ఉమ్మడి తూర్పు, పశ్చిమలో ప్రత్యామ్నాయ యాత్రలు
- తగ్గేదేలే అంటున్న పార్టీ కార్యకర్తలు, నాయకులు

టీడీపీ యువనేత నారా లోకేష్ కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు యువగళం పేరుతో చేపట్టిన పాదయాత్ర మరో 24గంటల్లో ప్రారంభం కానున్నది. దీనిపై రాజకీయ నేతల్లో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం నిబంధనలు విధించినా యాత్ర ఆగదంటున్నారు రాజకీయ విశ్లేషకులు. దీనిపై ఉమ్మడి పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాల టీడిపి నేతలు, కార్యకర్తలు దేనికైనా తగ్గేదేలే అంటున్నారు. ప్రత్యామ్నాయంగా ఇప్పటికే బైక్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. పాదయాత్ర విజయవంతం కావాలని ఆలయాల్లో పూజలు చేస్తున్నారు. పోలీసులు అడ్డుకుంటున్నా ససేమిరా అంటూ ర్యాలీలు సాగిస్తున్నారు. ఈ రెండు జిల్లాల్లో పరిస్థితి చూస్తుంటే పాదయాత్ర ఇక్కడికి చేరుకునే సరికి ప్రజాప్రభంజనాన్ని ఆపడం పోలీసుల తరం కాదనే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలపై ప్రజలు మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగైతే జగన్ పాదయాత్ర చేసేవాడా అంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం పోలీసులను ఆయుధంగా చేసుకుని ప్రజల హక్కులను అణచి వేస్తుందని, ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధిగా కనీసం వినే హక్కు లేదా అంటూ యువగళం గొంతెత్తి ప్రశ్నిస్తోంది.




## ఈ ఖర్మ ఎప్పుడు వదులుతుంది!



ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ఆరిమిల్లి, తదితరులు

ఇరగవరం మండలం అర్జునుడుపాలెం గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తణుకు నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పాల్గొన్నారు. రాధాకృష్ణ మాట్లాడుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయన్నారు. రైతుల పరిస్థితి అధ్వానంగా మారింద న్నారు. రైతులందరూ కూడా గత ప్రభుత్వంలో ఎప్పుడూ మాకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు, ధాన్యం అమ్మినా డబ్బులు ఎప్పుడు వస్తాయని ఎదురుచూస్తున్న పరిస్థితిలో రైతాంగం ఉందన్నారు. జగనన్న కాలనీలకు వెళ్లేందుకు దారి కూడా లేకపోవడంతో ఎవరూ కూడా ఇల్లు కట్టుకునే పరిస్థితిలో లేరన్నారు. అర్జునుడుపాలెం గ్రామంలో పూర్తిగా అభివృద్ధి కరువైందని అన్నారు. ఇటువంటి ప్రభుత్వం ఎప్పుడు మారుతుందా ఈ కర్మ ఎప్పుడు వదులుతుంది అనే ఆలోచనతో ప్రజలు ఉన్నారని అన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఇరగవరం మండల పార్టీ గోపిశెట్టి రామకృష్ణ, ఎర్రవరం మండల పార్టీ అధ్యక్షులు నాగరాజేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లిపూడి త్రిమూర్తులు, విల్లూరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల డబ్బును వైసిపి ప్రభుత్వం దోచేస్తుంది

ఉచిత పథకాల పేరుతో అన్ని శాఖలు, వర్గాలకు చెందిన డబ్బులను వైసీపీ ప్రభుత్వం దోచేస్తుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్‌వర్మ ఆరోపించారు. కోనపాపపేట, మూలపేట, పొన్నాడ తీరప్రాంత గ్రామాల్లో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి, రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తీరప్రాంత గ్రామాల్లో మత్స్యకారుల కోసం టీడీపీ హయాంలో రూ.4కోట్లతో నిర్మించిన మల్టీపర్పస్ ఫంక్షన్ హాళ్లను వైసీపీ ప్రభుత్వం సచివాలయాలుగా వినియోగిస్తుందని తెలిపారు. సముద్ర కోత కారణంగా తీరప్రాంత గ్రామాలను కోత నుంచి నివారించేందుకు జియో ట్యూబ్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో అనిశెట్టి సత్యానందరెడ్డి, మేరుగు సూరిబాబు, వోసువల్లి ఉప్మాకు, కంబాల రమణ, అప్పారావు, సిద్దినాగు, కొల్ని రమణ, సూరాడ శ్రీను, పల్లేటి శ్రీను, మారయ్య, కొర్లయ్య,బెనుగు శివాజీ పాల్గొన్నారు.

## బాబుకు జనాదరణ..వైసిపికి చెమటలు



లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని తంటికొండ వెంకన్న ఆలయంలో పూజలు చేస్తున్న జ్యోతుల నెహ్రూ

చంద్రబాబు సభలకు ప్రజలు నుంచి వస్తున్న ఆదరణ చూసి వైసీపీ ప్రభుత్వానికి చెమటలు పడుతున్నాయని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. టీడీపీ జాతీయ కార్యదర్శి లోకేష్ యువగళం పేరుతో చేపట్టనున్న పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గోకవరం లాణా సెంటర్‌లో దేవి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం 101 కార్లతో నియోజకవర్గం నలు మూలల నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భారీ ర్యాలీ నడుమ తంటికొండ వెంకన్న ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు లోకేష్ పాదయాత్ర అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మంగరాతి రాము, అడపా భరత్, బదిరెడ్డి అచ్చన్నదొర, బదిరెడ్డి బాబి, ఉంగరాల రాము, మండిగ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రజలు విసిగిపోయారు. ఓటమి భయంతోనే లోకేష్ యువగళం పాదయాత్రపై ఆంక్షలు.
ప్రజల్లో తిరిగే స్వేచ్ఛ లేదా?
-యనమల రామకృష్ణుడు, ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నేత



# ఓటమి భయంతోనే ఆంక్షలు

- పాదయాత్రకు ఆంక్షలు, అర్ధంకాని నిబంధనలు
- ఆరు దాటొద్దు, మైకు వాడొద్దు, రోడ్డుపై మాట్లాడకూడదట!
- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు

ఓటమి భయంతోనే జగన్ ప్రభుత్వం నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రకు ఆంక్షలు, ఆటంకాలు సృష్టిస్తోందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. రెడ్డిగూడెం మండల కేంద్ర పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ, జనవరి 27వ తేదీన ఉదయం 11 గంటలకు కుప్పంలోని వరదరాజ స్వామి దేవాలయం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభం అవుతుందన్నారు. ఆరు దాటొద్దు మైకు వాడొద్దు, రోడ్డు మీద మాట్లాడొద్దు అనడం చూస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలకులకు పిచ్చెక్కినట్టుంది.సమస్యలపై ప్రజల తరుపున ప్రజాగళమై పోరాడ కూడదా ? ప్రజా సమస్యలు ప్రశ్నించడా నికి వస్తుంటే ఇన్ని అడ్డంకులా, ప్రభుత్వం ఇంతలా భయపడాలా ? జగన్ ప్రభుత్వం భయపడుతున్నందునే అధికార



లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలంటూ మాట్లాడుతున్న దేవినేని ఉమ

యంత్రాంగం, పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని ఆంక్షలతో అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. అరచెయ్యి అడ్డం పెట్టి సూర్యకాంతి ఆపలేరు. అదేవిధంగా లోకేష్ బాబు యువగళం పాదయాత్రను ఆపలేరు. పాదయాత్రలో మేమంతా భాగస్వామ్యం అవుతాం. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి అడుగులో అడుగు వేసుకుంటూ ముందుకు సాగుతారని దేవినేని ఉమా ఆకాంక్షించారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపిదే విజయం



పొన్నూరు టీడీపి కార్యాలయంలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ధూళిపాళ్ల నరేంద్ర

సమన్వయంతో కలిసి పనిచేస్తే రానున్న ఎన్నికల్లో విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాడి రైతుల ఆరాధ్యుడు, క్షీర విప్లవ సారథి దివంగత ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 29వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. వీరయ్య చౌదరి బాటలో నడవటమే ఆయనకు మనం అర్పించే ఘనమైన నివాళి అన్నారు. ప్రజల్లో ఉన్న అభిమానమే తమ కుటుంబానికి అదృష్టం, బలమని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం అరాచకం మనకు ఏ విధంగానూ అడ్డు రావన్నారు. కాలాన్ని బట్టి పరిస్థితులకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం మాజీ మంత్రి వీరయ్య చౌదరి, డాక్టర్ ఎన్టీ రామారావు, పరిటాల రవి చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రాజకీయాల్లో మరువలేని నేత పరిటాల

తెలుగు రాజకీయాల్లో మరువలేని నేత పరిటాల రవి అని టిడిపి పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ అన్నారు. మాజీ మంత్రి దివంగత పరిటాల రవి 18 వర్ధంతిని తెనాలి పట్టణం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో జరిగింది. నేతలు మాట్లాడుతూ పరిటాల రవి రాజకీయ ప్రస్థానం టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు తో ప్రారంభమైందని. ఆయన సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా చురుకైన పాత్ర పోషించారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన సేవలు మరువరానివని పేర్కొన్నారు. ఆయన హత్య యావత్తు తెలుగు ప్రజలను కలచి వేసిందని వెల్లడించారు . ఆయన సతీమణి సునీతమ్మ కుమారుడు శ్రీరామ్ ప్రజలకు చేరువగా పార్టీకి వెన్నుదన్నుగా నిలవడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్.రాష్ట్ర ఎస్.సి.సెల్ అధికార ప్రతినిధి కంచర్ల ఏడుకొండలు, జిల్లా పార్టీ నేత అక్కిశెట్టి వెంకటేశ్వర రావు లు ప్రసంగించారు.

## యువగళంకు మద్దతు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్, వైసీపీ ప్రభుత్వ వైఖరితో ఇబ్బందులు పడుతున్న అన్నివర్గాల ప్రజలకు అండగా నిలబడి వారికి భరోసా కలిగించడానికి కుప్పం నుండి చేపట్టబోయే పాదయాత్ర యువగళంకు సంఘీభావం తెలుపుతూ బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నుండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో కలిసి పాద యాత్ర చేపట్టారు. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ వేగేశన నరేంద్ర వర్మ దారి పొడవునా ఉన్న దేవాలయాలు, ప్రార్థన మందిరాలలో యువగళం విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. బాపట్లలో ప్రసిద్ధి గాంచిన శ్రీ భావ న్నారాయణ స్వామి గుడి వద్ద తెలుగుదేశం నాయకులతో కలిసి 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారికి ధైర్యం చెబుతూ తెలుగుదేశం పార్టీని ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా లోకేష్ యువగళం చేపడుతున్నారు.

## యువగళాన్ని ఆపలేరు: సౌమ్య



కంచికచర్లలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సౌమ్య

కంచికచర్ల టౌన్ అంబేద్కర్ కాలనీ 19, 20 వార్డులలో స్థానిక టిడిపి నేతలతో కలిసి ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న యువగళం పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. పాదయాత్రకు ఎంతమంది వస్తారు, ఏయే కార్లు వస్తాయి, రంగు, నెంబర్లు అని డీజీపీ అడగడం హాస్యాస్పదం అన్నారు. పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు వస్తారని, ముఖ్యంగా ముఖ్యమంత్రి బాధితులంతా వస్తారని అన్నారు. ఉద్యోగస్తులకు హామీలు ఇచ్చి మోసం చేశారు. యువతకు 2 లక్షల 33 వేల ఉద్యోగాలు ఇస్తానన్నారు, ఒక్క ఉద్యోగం ఇచ్చింది లేదు. కరెంట్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి, బస్సు చార్జీలు భారీగా పెంచారు, ఇంటి పన్ను, చెత్త పన్ను వేస్తున్నారు సామాన్యుడు బతికేది ఎలా అని ప్రశ్నించారు. రైతులకు ఇవ్వాల్సిన ధాన్యం బకాయిలు ఇవ్వలేదు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టించారు, మైనారిటీ, కాపు లోన్లు దారి మళ్ళించారు, ఆ బాధిత కుటుంబ సభ్యులు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారు. తాడేపల్లిలో ఉన్న ముఖ్యమంత్రి బయటకు రావాలంటే వందల పోలీసులను పహారా పెట్టుకొని, పరదాలను కట్టుకుని ట్రాఫిక్ ఆపేసి తిరుగుతాడు.నువ్వు ఎన్ని అడ్డంకులు సృష్టించినా, ఎన్ని కుట్రలు పన్నినా పాదయాత్రను అడ్డుకోలేవు అని సౌమ్య తేల్చి చెప్పారు.

## వైసిపిని తరిమికొట్టే రోజులొచ్చాయి: తాతయ్య

తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు వత్సవాయి మండలం వత్సవాయి గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారు. తాతయ్య గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక మాంద్యంతో కుదేలవుతోందని, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితిలో ఉందంటే ఆర్థిక కష్టాలు ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజలందరూ ఏకమై వైసీపీని తరిమికొడుతూ జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలో కార్యకర్తలకు భరోసాగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు దొంతు చిన్న, వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీను, చిట్టూరి రమేష్, పెద్ది రామారావు, కణతాల రామకృష్ణ, ఉప్పుగండ్ల రాధాకృష్ణ,ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, వడ్లమూడి అజేష్, నెల్లూరి నారాయణ, నెల్లూరి కోటేశ్వరరావు,కణతాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో పండూరికి సత్కారం

శకపురుషుని శతజయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద ఆధ్వర్యంలో తెనాలి పట్టణంలో సంవత్సరం పాటు నిర్వహించే ఏర్పాట్లలో భాగంగా ఎన్టీఆర్ నటించిన చిత్రాలను సోమవారం నుండి శుక్రవారం వరకు ఉచితంగా ప్రదర్శనకు శతజయంతోత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.పెమ్మసాని థియేటర్లో ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలలో భాగంగా అక్బర్ సలీం అనార్కలి చిత్రం ప్రదర్శించారు. రోజుకొక కళాకారునికి సత్కారంలో భాగంగా గాయకుడు, బుర్రకథ కళాకారుడు పండురి కుటుంబరావుని టిడిపి నాయకులు బడుగు రామ్మూర్తి, కనగాల శ్రీనివాసరావు, ఊరికి శ్రీనివాస రావు, బడుగు రాంబాబు, సాంబశివరావులు సత్కరించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ పాలనలో అన్ని వర్గాలతో పాటు వ్యాపారస్తులకూ తీరని అన్యాయం జరిగింది. పన్నులు పెరిగాయని వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

- పనబాక లక్ష్మి కేంద్ర మాజీ మంత్రి



## గొట్టిపాటి కొండప నాయుడుకు ఘన నివాళి



రైతు జన బాంధవులు, కావలి మాజీ ఎమ్మెల్యే, టిడిపి నాయకులు స్వర్గీయ గొట్టిపాటి కొండప నాయుడు 21వ వర్ధంతి సందర్భంగా బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు కావలి పట్టణంలోని గొట్టిపాటి కాంస్య విగ్రహం వద్ద గొట్టిపాటి కొండప నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహించిన వర్ధంతి కార్యక్రమానికి హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. గొట్టిపాటి కొండపనాయుడు ఆశయాలను కొనసాగిస్తామని, ఆయనకు తమ కుటుంబంతో ఉన్న అనుబంధం మరువలేనిదని, రైతాంగానికి వారు చేసిన సేవలను కొనియాడారు.

## పాదయాత్ర సింహం పంజా విసిరినట్టు ఉంటుంది

కోవూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పోలం రెడ్డి ఇందుకూరుపేట మండలంలో పర్యటించారు. లేబూరులో ఇదేం కర్మ మన రాష్ట్రానికిలో పాల్గొన్నారు. నారా లోకేష్ యువగళం కార్యక్రమం గురుంచి హేళనగా మాట్లాడిన ప్రసన్న కుమార్ రెడ్డి గురువింద సామెత గుర్తుందా అని ప్రశ్నించారు. వేటాడే సింహం మాటేసీ పంజా విసిరితే ఎలా ఉంటుందో యువగళం అలా ఉంటుంది అని తెలిపారు. గర్జించే సింహం శ్వాస ఎంత గంభీరంగా ఉంటుందో యువగళంలో లోకేష్ అన్న గళం అంత గంభీరంగా ఉంటుందన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటే బలంగా వినిపించే గొంతుక

ప్రజాస్వామ్యంలో ఓటే బలంగా వినిపించే గొంతుకని, దేశ భవిష్యత్తును మార్చే ఓ కరదీపికని పర్చూరు టీడిపి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా యువతకు ఆయన సందేశమిస్తూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేందుకు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పొందిన విద్యార్థులే నవ సమాజ నిర్మాతలని ఆయన ఉద్ఘాటించారు.

## ఘనంగా ఓటరు ప్రతిజ్ఞ

అర్ధవీడు మండలం అర్ధవీడు సచివాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విఆర్ఓ మదర్ వలి పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ప్రతిజ్ఞ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రను విజయవంతానికి పూజలు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరుతూ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ రాజ రాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇంచార్జ్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. అనంతరం రూరల్ టిడిపి నేతలు, కార్యకర్తలు సాల్వేషన్ ఆర్మీ చర్చ్, బారా షాహిద్ దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్ర వ్యక్తిగతంకాదని, కులానికో మతానికో సంబంధించినది కాదని ప్రజాహితం, ప్రజా చైతన్యం కోసం నారా లోకేష్ చేపట్టిన యాత్రని అన్నారు. యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు, సమస్యలు లేకుండా సంపూర్ణంగా విజయ వంతం కావాలని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యంలో భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలరాస్తోందని, జీవో నెంబర్ 1 తీసుకొచ్చి పాదయాత్రకు అనుమతులు లేవని చెప్పారని కానీ న్యాయస్థానాలు పాదయాత్రకు అనుమతులు ఇచ్చాయని అన్నారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు టీడీపీ ప్రభుత్వం సహకరించలేదా? రక్షణ కల్పించలేదా? శాంతియుత పాదయాత్ర చేసుకునేందుకు అవకాశం కల్పించలేదా? అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి వైసీపీ ఎమ్మెల్యేలు గుండెలపై చేయి వేసుకొని మనస్సాక్షితో ఆలోచించాలని హితవు పలికారు.

## నేడు మహాపాదయాత్ర



ఈ నెల 27వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోయే యువగళం పాదయాత్ర కార్యక్రమ వివరాలను బాపట్ల నియోజకవర్గ టీడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని వెల్లడించారు. యువగళం కార్యక్రమానికి మద్దతుగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి గురువారం 8 గం.లకు కర్లపాలెం ఐలాండ్ సెంటర్ వద్ద నుంచి బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు మహా పాదయాత్ర కార్యక్రమం చేపట్టనున్న పేర్కొన్నారు. దేవాలయాలు, చర్చ్‌లు, మసీదులలో యువగళం కార్యక్రమం విజయవంతం కావాలని ప్రార్థనలు చేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పోస్టర్ ఆవిష్కరణ

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికిలో భాగంగా వెంకటగిరి పట్టణంలోని 10వ వార్డు, మనులాలపేట కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజా అభిప్రాయాన్ని సేకరించారు. అనంతరం జరిగిన రచ్చబండ కార్యక్రమంలో ప్రజలు అనేక సమస్యలపై మాట్లాడారు. తెలుగు యువత ఆధ్వర్యంలో లోకేష్ యువగళం పాదయాత్ర వాల్ పోస్టర్లను ఆధ్వర్యంలో ప్రారంభించారు. పలువురు నేతలు పాల్గొన్నారు.



# ముస్లిం ద్రోహి జగన్: మాలేపాటి



కావలి పట్టణ 35వ వార్డు వైకుంఠపురంలో బుధవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బ నాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా నాగూర్ మీరావలి దర్గాలో ప్రార్థనలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచి వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ప్రజలందరూ మాకు రంజాన్ తోఫా రావడం లేదని, దుల్హన్ పథకాలు వర్తింప చేయడం లేదని, నాలుగేళ్లుగా తమ ప్రాంతానికి ఎటువంటి నాయకులు గానీ అధికారులు కానీ వచ్చి పరామర్శించిన దాఖలాలు లేవని వాపోయారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ జగన్ ముస్లిం ద్రోహిగా మారారన్నారు. బటన్ నొక్కి ప్రజలకు పథకాలు అందిస్తున్నానని, వారికి ఏ బాధలు, సమస్యలు లేవని సీఎం చేస్తున్న ప్రచారం బూటకమన్నారు. జగన్ పాలనలో గ్యాస్ ధర రెండింతలు పెరిగిందన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

ఈ మూడున్నర సంవత్సరాలకాలంలో జగన్ ప్రభుత్వంలో వేసిన అభివృద్ధి శూన్యం. రాబోయే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించుకోకుంటే రాష్ట్రం అధోగతి పాలవుతోంది.

– పరిటాల సునీత, మాజీ మంత్రి



## 'యువగళం' విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు




తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేసే 'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ బుధవారం కర్నూలులో కర్నూలు పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి అధ్యక్షులు వై.నరసిమ్ములు ఆధ్వర్యంలో వినాయకుడి గుడిలో. సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పార్లమెంట్ బి.సి సెల్ అధ్యక్షులు సత్రం రామక్రిష్ణుడు, కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి టి.జి.భరత్ పాల్గొన్నారు.

## యువగళం బహిరంగ సభను విజయవంతం చేయాలి



లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా 27న కుప్పంలో నిర్వహించే బహిరంగ సభకు పాకాల మండలం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పులివర్తి నాని బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

## లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలకండి



నారా లోకేష్ బాబు తిరుమల పర్యటన సందర్భంగా బుధవారం కడప నుండి తిరుమలకు రైల్వే కోడూరు మార్గం ద్వారా పోవుచున్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని 5 మండలాల నుండి భారీగా తరలివచ్చి సాయంత్రం 5 గంటలకు రైల్వే కోడూరు పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకొని స్వాగతం పలకాలని రైల్వే కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు కోరారు.

## హెూదా, విభజన హామీలు అమలుకై బహిరంగ సభ

ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలుకై విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బస్సు యాత్ర సందర్భంగా బుధవారం అనంతపురంలో బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చేస్తున్న ప్రత్యేక హెూదా బస్సు యాత్రకు సంపూర్ణ మద్దతునిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు ప్రధాన కార్యదర్శి జి. వీరేంద్ర ప్రసాద్, బండారు శంకర్ మరియు ఆనందు, శేఖర్, మనోజ్, అంజి, అరుణ్ పాల్గొన్నారు.

# 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'లో సమస్యల ఏకరువు



శ్రీకాళహస్తిలోని 12వ వార్డులో జరిగిన 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో పాల్గొన్న టీడిపి నాయకులు, కార్యకర్తలు

శ్రీకాళహస్తిలోని 12వ వార్డులో తిరుపతి పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. తొలుత నారా లోకేష్ చేపట్టే 'యువ గళం' విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇటీవల మరణించిన టీడీపీ నాయకుడు సంపత్ కుమార్ చిత్రపటానికి నివాళులు అర్పించి, వార్డులో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, జిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకా దేవి, రైతు విభాగం తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ప్రకాష్ నాయుడు, మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి షేక్ జిలానీ పాల్గొన్నారు.

### నేతులపల్లిలో...

పరిగి మండలం నేతులపల్లిలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, ఈశ్వర్, శేఖర్, జావీద్, రాధాకృష్ణ లక్ష్మీనారాయణ, జీరప్ప, నాగభూషణ, లక్ష్మీనారాయణ, లోకేష్, ఈరన్న, గోపాల్, షఫీ, రాము తదితరులు పాల్గొన్నారు.






### తంగేళ్లపాళెంలో...

శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తమ పంచాయితీలో పలు సమస్యలను తెలియజశారు.

### తోలగంగానపల్లిలో...

కమలాపురం నియోజకవర్గం వల్లూరు మండలం తోలగంగానపల్లిలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. టీడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు కరపత్రాలు పంచుతూ అధికార వైసిపి నాయకులతో రాష్ట్ర ప్రజలకు జరుగుతున్న అన్యాయాల గురించి ప్రజలకు వివరించారు.



## మూడున్నర ఏళ్లలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి?

మాదినేని ఉమామహేశ్వర్‌నాయుడు



జగన్మోహన్ రెడ్డి పాలన మూడున్నర ఏండ్లు గడిచిన కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కడైనా గంపెడు మట్టి తీసి, ఓ క్యూబిక్ మీటర్ కాంక్రీట్ వేశారా అని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర్ నాయుడు ప్రశ్నించారు. కళ్యాణదుర్గం మండలం పాలవాయిలో మంగళవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరనాయుడు పాల్గొని పార్టీ కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చ కట్టపై ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ పని తీరును ఎండగట్టారు. కళ్యాణదుర్గం ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి తీసుకున్న ఉషశ్రీ చరణ్ నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేసిందో తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



"పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు సీఎం గారూ.. పచ్చని చెట్టుపై గొడ్డలి పెట్టు పర్యావరణానికే కాదు మనకీ ప్రమాదమే. అడ్డంగా దోచిన డబ్బు తిని బతకలేవు అనేది మీరు తెలుసుకుంటే, మీ విధ్వంసం కాస్తయినా తగ్గుతుంది. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# మారని పాలకుల తీరు

**• డోలీలో మృతదేహం తరలింపు • అభివృద్ధి అంటే ఇదేనా గిరిజనుల మండిపాటు**



పభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు.. కానీ గిరిజనుల తలరాతలో ఎలాంటి మార్పు రావటం లేదు. వారికి అవస్థలు తప్పడం లేదు ఇందుకు అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గం రావికమతం మండలంలోని టీమలపాడు పంచాయతీ శివారు చలసింగం గ్రామస్థులే నిదర్శనం. చలిసింగం గ్రామానికి చెందిన కొప్పుల రవీంద్ర అనే యువకుడికి తీవ్రమైన జ్వరం, ఒళ్లు, తలనొప్పులతో ఇబ్బంది పడుతుండగా నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లారు. రవీంద్ర అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందడంతో మృతదేహాన్ని డోలి కట్టి అనేక అవస్థలతో కొండలు, గుట్టల్లోనూ నడిచి తరలించారు. తరచూ ఎన్నికలు వస్తున్నాయి.. పాలకుల మారుతున్నారు కానీ వారు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. చలిసింగం గిరిజన గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని చాలాకాలం నుంచి గిరిజనులు అధికారులకు మొర పెట్టుకుంటున్నారు.ప్రజా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు వినతులు అందజేస్తున్నా అవి నెరవేరడం లేదు. వారి జీవన శైలిలో మార్పులు రావడం లేదు.. విద్యతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పన మాట ఎలా ఉన్నా.. వైద్యం వారికి అందని ద్రాక్షలా మారింది. తరచూ రోగులను డోలీ కట్టి నర్సీపట్నం కొత్తకోట వంటి ప్రాంతాలకు కిలోమీటర్ల దూరం తీసుకెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా పాలకులు స్పందించి తమకు కనీస రహదారి సదుపాయం కల్పించాలని గిరిజనులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏ వర్గానికి మేలు చేయని జగన్ సర్కార్

వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడున్నర ఏళ్ళు గడుస్తున్నా ఏపీలో ఉన్న ఏ వర్గానికి మేలు చేసిన సందర్భాలు లేవని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సుంకర వేణుగోపాల్ విమర్శించారు. నిత్యావసరాల ధరలు ఆకాశ్నాంటాయన్నారు. పేదలపై పన్ను భారాన్ని పెంచారన్నారు. యువతను ఉద్యోగాల పేరిట మోసం చేశారన్నారు. రాష్ట్రంలో మత్తు మందు కొదువ లేకుండా చేసిన ఏకైక ప్రభుత్వం వైసిపిదే అని ఎద్దేవా చేశారు. జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యదర్శి అంపావతిన నాగ సుబ్బరాయుడు, కడప పార్లమెంటరీ యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి నాపారి లక్ష్మీనరసింహా, నందమూరి యువసేవాసమితి పట్టణ అధ్యక్షుడు గోమేధికం సుదర్శన్, ఎక్కలూరు ఆంజనేయులు, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం బహిరంగ సభను విజయవంతం చేయాలి

మాజీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడబోతున్న యువగళం పాదయాత్ర సందర్భంగా 27వ తేది కుప్పంలో నిర్వహించే బహిరంగ సభకు పెద్దఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, నియోజకవర్గ టిడిపి ఇంచార్జి పులివర్తి నాని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# నిబంధనలు అధికార పార్టీకి వర్తించవా



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో చేయనున్న పాదయాత్రకు 15 అసంబద్ధ, అప్రజాస్వామిక షరతులు పెట్టి, పాదయాత్రకు పోలీసులు రక్షణ కల్పిస్తామన్న అంశం లేకుండా మూడు రోజులకు మాత్రమే అనుమతిస్తూ పోలీసులు ఉత్తర్వులు ఇవ్వటాన్ని రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తప్పు పట్టారు. బుధవారం భట్టిప్రోలులో విలేఖర్లతో ఆయన మాట్లాడుచూ జనవరి 27 నుండి లోకేష్ చేయనున్న పాదయాత్రకు పోలీసులు ఇచ్చిన అనుమతిని పరిశీలిస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భయాందోళనలో ఉన్నట్లు తేటతెల్లమవుతుందన్నారు. మున్సిపాలిటీ రోడ్స్, పంచాయతీ రోడ్స్ మీద మీటింగులు పెట్టకూడదని, పరిమిత వాహనాలను మాత్రమే ఉపయోగించాలని, సౌండ్ బాక్సులు పెట్టకూడదని, టపాసులు పేల్చకూడదని, మారణాయుధాలు కలిగివుండ కూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా అనుమతులు రద్దు చేస్తామనటం వెనుక ప్రభుత్వ కుట్ర దాగివున్నదని విమర్శించారు. రాష్ట్రంలో ప్రభుత్వ అసమర్ధ పరిపాలనకు వ్యతిరేకంగా, ప్రజలు అసంతృప్తితో వుండి చంద్రబాబు సభలకు జనం పోటెత్తుతున్నారని, లోకేష్ పాదయాత్రకు కూడా ప్రజలు ముఖ్యంగా యువత బ్రహ్మరథం పట్టటానికి సిద్ధంగా వున్నారని, అది గమనించిన జగన్ అభద్రతాభావంలో ఉన్నాడని అన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, 27 నుండి చేయనున్న 400 రోజులు - 4000 కిమీ సుదీర్ఘ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, కంకిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో, పెనమలూరు నియోజకవర్గ ఇంచార్జ్ బోడె ప్రసాద్ గారి నాయకత్వంలో, కంకిపాడు పట్టణంలోని శివాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగానమ్మ కోవెల నందు 101 కొబ్బరికాయలు కొట్టారు.



## ఓటీఎస్‌పై టీడీపీ ఆధ్వర్యంలో నిరసన

ఓటీఎస్ పద్ధతిలో ఇచ్చిన పట్టాలు, రికార్డులు చూపడంలేదంటూ తెలుగుదేశం పార్టీ లబ్దిదారులు నిరసన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా హిందూపురం నియోజకవర్గం కొట్నూరు సచివాలయం వద్ద టీడీపీ లీగల్సెల్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ ఆధ్వర్యంలో బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటీఎస్ పేరుతో వైసీపీ ప్రభుత్వం లబ్దిదారుల నుంచి డబ్బులు వసూలు చేసి పట్టాలు ఇచ్చారు. కానీ బ్యాంకుల్లో రుణాల కోసం వెళ్లే పనిచేయలేదన్నారు. పట్టాలలో పేర్లు ఉన్నాయికానీ రికార్డుల్లో లేవన్నారు. ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఓటీఎస్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## యువగళం విజయవంతం కావాలి: శ్రీనివాసులు



ప్రజా వ్యతిరేక విధానాలపై తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పోలవరం టిడిపి ఇన్చార్జి బొరగం శ్రీనివాసులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పాదయాత్రకు పోలవరం నియోజకవర్గ ప్రజల నుంచి యువత నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు.

## గౌరాజుపల్లి 'ఇదేం ఖర్మ'కు విశేష స్పందన

శ్రీసత్య సాయి జిల్లా రొద్దం మండలం ఎం. కొత్తపల్లి పంచాయతి గౌరాజుపల్లి గ్రామంలో బుధవారంఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంను జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బి. కె. పార్థసారథి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటింటికి తిరిగి వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని భరోసా ఇచ్చారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, సర్పంచులు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు


https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1950

గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు. 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందింది.




## చైతన్యరథం

గురువారం, 26 జనవరి 2023

### తీరు మార్చుకొని వైసిపి సర్కార్

జగన్ సర్కారుకు కోర్టు తీర్పులంటే అస్సలు పడదు. ప్రజలు 151 సీట్లు ఇచ్చారు కదా అదే పెద్ద తీర్పు. ఇక కోర్టులతో పనేమిటి అన్నది సీఎం జగన్ అభిప్రాయంగా ఉంటుంది. రైతులకు రాయితీపై పురుగు మందులు సరఫరా చేసిన డీలర్లకు బకాయి పడ్డ రూ.30 కోట్ల రూపాయల రాయితీ ని సొమ్మును ఇవ్వాలని కోర్టు ఆదేశించినా ఇప్పటీవరకు ఇవ్వలేదు. త్వరలో ఇచ్చేస్తామని సాక్షాత్తు కోర్టులో చెప్పినా. తర్వాత ఆ సంగతి మర్చిపోయారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా తొక్కి పెట్టి డీలర్లను నానా రకాలుగా వేధించడం సబబుగా లేదు. ఈ రాయితీకిగాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 60% నిధులు రాష్ట్రానికి చేరినా సర్కారు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విచారకరం. పైగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన 40% నిధుల ఊసే ఎత్తక పోవడం ఆశ్చర్యంగా ఉంది. జాతీయ ఆహార భద్రత మిషన్ కింద రాష్ట్రంలో 2016 నుంచి 40 మంది డీలర్లు రైతులకు పురుగుమందుల రాయితీపై సరఫరా చేస్తున్నారు. అయితే 2018 వరకు వీరి పరిస్థితి బాగానే ఉన్నా 2019లో నుంచి ఇంత వరకు రూ.30 కోట్ల విడుదలపై ఏళ్లు గడిచిన చర్యలు తీసుకోకపోవడం విచారకరం. బిల్లులు ఆర్థిక శాఖలో పెండింగ్‌లో ఉన్నాయని తాము ఏం చేయలేమని వ్యవసాయ శాఖ అధికారులు చేతులు ఎత్తేశారు. ఆర్థిక శాఖాధికారులు చెబుతున్న దాన్నిబట్టీ పది పదిహేను రోజుల్లో వచ్చేస్తాయని రైతులులు ఆశ పెట్టుకున్నారు కానీ ఎప్పటీకప్పుడు అది వాయిదా పడుతూనే ఉంది. దీనితో విసుగెత్తిన డీలర్లు హైకోర్టును ఆశ్రయించారు.

### పక్కదారి పట్టిన సబ్‌ప్లాన్ నిధులు

ఎస్సీ. ఎస్టీల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని మరుగునపర్చి రాష్ట్రం దేశంలోనే తొలి స్థానంలో ఉందని బుకాయిస్తోంది. ఈ విషయం తెలిసినా కూడా తమ వర్గాలకు జరుగుతున్న అన్యాయంపై వైసీపీకి చెందిన దళిత, గిరిజన మంత్రులు ఎమ్మెల్యేలు దూరంలో ఉన్నారు. రాష్ట్రంలో నోరు ఎత్త లేని దుస్థితిలో ఉన్నారు. రాష్ట్రంలో పదేళ్ల క్రితం అమల్లోకి వచ్చిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం గడువును జగన్ సర్కార్ మొక్కుబడిగా పొడిగించిందన్న విమర్శలున్నాయి. గడువు పొడిగిస్తే ఉపయోగం లేదు. సబ్ ప్లాన్ నిధులు కచ్చితంగా ఖర్చు చేసి బడుగుల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత వైసిపి సర్కార్ పైన ఉంది. లేనట్లయితే ఆయా వర్గాలకు అన్యాయం చేసినట్లే అవుతుంది.

## పారిశ్రామిక, వాణిజ్య రంగాలపై విద్యుత్ బాదుడు




శ్రీనివాస ప్రసాద్

రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిపై విద్యుత్ రంగంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ప్రభావం పడుతోంది. దీనిపై వాణిజ్య, పారిశ్రామిక వర్గాల నుంచి నిరసన వ్యక్తం అవుతోంది. విద్యుత్ సుంకాన్ని పెంచడం ద్వారా పారిశ్రామిక, వాణిజ్య విద్యుత్ వినియోగ దారులపై ఏటా సగటున 2,600 కోట్ల భారాన్ని ప్రభుత్వం మోపింది. యూనిట్‌కు 6 పైసలుగా ఉన్న సుంకాన్ని గత సంవత్సరం ఏప్రిల్ నుంచి రూపాయికి పెంచింది. 2022లో మే నుంచి ఆగస్టు వరకు పారిశ్రామిక, వాణిజ్య విద్యుత్ కనెక్షన్ల ద్వారా 9,225.12 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరిగింది. దీనిపై పెరిగిన సుంకం ప్రకారం 922.51 కోట్లను డిస్కంలు వసూలు చేశాయి. గతంలోమాదిరి యూనిట్‌కు 6 పైసలు చొప్పున పరిగణిస్తే, ఇదే విద్యుత్ వినియోగానికి 55.35 కోట్లు చెల్లిస్తే సరిపోతుంది. విద్యుత్ సుంకం పెంపుతో నాలుగు నెలల్లోనే 867.16 కోట్ల భారం పడింది. ఈ రూపేణా సబ్సిడీల భారాన్ని ప్రభుత్వం తగ్గించుకుంటోందన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే విద్యుత్ సుంకం ఎక్కువగా ఉంది. తెలంగాణలో యూనిట్‌కు 6 పైసలు, కేరళలో 10 పైసల చొప్పున అక్కడి ప్రభుత్వాలు వసూలు చేస్తున్నాయి. తమిళనాడులో యూనిట్‌కు 36 పైసలు, కర్ణాటకలో యూనిట్‌కు 47 పైసలు వంతున విద్యుత్ సుంకాన్ని విధిస్తున్నాయి. అత్యధికంగా వసూలు చేస్తున్న కర్ణాటకతో పోల్చినా మన రాష్ట్రంలో 213 శాతం అధికంగా వసూలు చేయడం గమనార్హం. విద్యుత్ టారిఫ్ ప్రకారం విద్యుత్ డిమాండ్ ఛార్జీలతో కలిపి యూనిట్‌కు సగటున 7రూపాయల 60పైసల వంతున డిస్కంలు వసూలు చేస్తున్నాయి. దీనికి ట్రూఅప్ ఛార్జీలు కలిపితే యూనిట్ ధర సుమారు 8 వరకు చేరింది. విద్యుత్ సుంకం పెంపుతో యూనిట్‌కు 9 చొప్పున చెల్లించాల్సి వస్తోంది. నోట్ల రద్దు, జీఎస్టీ పెంపు వంటి పరిణామాలతో కొన్నేళ్లుగా పారిశ్రామిక రంగం సవాళ్లను ఎదుర్కొంటోంది. కొవిడ్ తర్వాత ఆర్థిక సమస్యలు పెరిగాయి. ఈ పరిస్థితుల్లో పారిశ్రామిక రంగాన్ని ఆదుకోడానికి బదులుగా విద్యుత్ సుంకాన్ని పెంచడం ద్వారా వేల కోట్ల భారాన్ని ప్రభుత్వం వేయడం ఏమిటని పరిశ్రమల నిర్వాహకులు ప్రశ్నిస్తున్నారు. ఈ భారాన్ని తట్టుకోవడం చిన్న పరిశ్రమలకు కష్టమని చెబుతున్నారు. మరోవైపు కొవిడ్ సమయంలో రీస్టార్ట్ ప్యాకేజీ కింద 2020 ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన విద్యుత్ డిమాండ్ ఛార్జీలు 188 కోట్లు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ చెల్లించకపోవడాన్నీ పారిశ్రామికవేత్తలు తప్పుపడుతున్నారు.

WATCH

LISTEN

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/

కరెంట్ చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయి. బస్సు చార్జీలు భారీగా పెంచారు. ఇంటి పన్ను పెంచారు. చెత్త పన్ను వేస్తున్నారు. దాని వలన మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

- తంగిరాల సౌమ్య, మాజీ ఎమ్మెల్యే



# ఓటమి భయంతోనే యువగళంకు ఆంక్షలు

## మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు



ఓటమి భయంతోనే యవగళం పాదయాత్రకు ఆంక్షలు, ఆటంకాలు సృష్టిస్తున్నారని మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. నారా లోకేష్ "యువగళం" పాదయాత్రకు సవాలక్ష ఆంక్షలు విధించడం జగన్ అభద్రాభావానికి నిదర్శనమన్నారు. లోకేష్ పాదయాత్ర తాడేపల్లి ప్యాలెస్ సహా వైసిపి నేతలందరిలో కంటిమీద కునుకులేకుండా చేస్తోందన్నారు. ఇన్నాళ్లూ పాదయాత్ర అంటే భయం లేదంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిన వైసిపీ నేతలు ఆచరణలో అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తుండం దేనికి సంకేతమని ప్రశ్నించారు. అవినీతి పునాదులు కదులుతాయనే వైసిపి నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని చీకటి జీవోలు తెచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. పాదయాత్రకు పొంతనలేని సమాచారం కోరుతూ డీజీపీతో లేఖ రాయించడమేంటి? బాధ్యత మరిచిన పోలీసులు అధికార వైసీపీ నేతల సేవలో తరలించడం దుర్మార్గపుచర్య. ప్రజాస్వామ్య భారతదేశంలో పాదయాత్రలు ఇవాళే మొదలయ్యాయా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం కలిగించడం నేరమెలా అవుతుందో జగన్ సమాధానం చెప్పాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు మేము ఇలానే అడ్డుకున్నామా? మూడున్నరేళ్ల జగన్ పాలనలో ఏ వర్గం ప్రజలూ సంతోషంగా లేరన్నారు. జాబ్ క్యాలెండర్ పేరుతో చేసి దగా వల్ల యువత భవిష్యత్ ప్రశ్నార్థకమైందన్నారు. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర నిరాశ, నిర్వేదంలో కూరుకుపోయారని, రాష్ట్రంలో నిరుద్యోగ రేటు 13 శాతానికి పెరిగిందన్నారు. పారిశ్రామిక ప్రగతి కుంటుపడింది. జే ట్యాక్స్ కు భయపడి పారిశ్రామిక వేత్తలు పొరుగు రాష్ట్రాలకు క్యూ కట్టారని దుయ్యబట్టారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి న్యాయబద్ధంగా నిధులు రావాల్సినప్పటికీ కేసుల మాఫీ కోసం జగన్ నోరు మెదపడం లేదని విమర్శించారు. రాజధాని అమరావతిని చంపేశారు. ఆంధ్రుల జీవనాడి పోలవరం ఎక్కడ వేసిన గొంగళి అన్నట్లే తయారైంది. జగన్మోహన్ రెడ్డి ఎన్ని ఆటంకాలు కల్పించినా , సవాలక్ష ఆంక్షలతో అడ్డుకునే ప్రయత్నం చేసినా యువగళం పాదయాత్ర ప్రభంజనం సృష్టించనుందని హెచ్చరించారు. జగన్ అరాచకపాలనతో విసిగిపోయిన ప్రజలు తమ కష్టాలను చెప్పుకునేందుకు లోకేష్ పాదయాత్ర కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ అవినీతి కోటలు బద్ధలవడం ఖాయం. తెలుగుదేశం విజయదుంధుభి మోగించడం ఖాయమన్నారు.

# జగన్‌కు బుద్ధి చెప్పేందుకు దళితులంతా సిద్ధం: రామాంజనేయులు



జగన్‌కు బుద్ధి చెప్పేందుకు దళితులంతా సిద్ధంగా ఉన్నారని టిడిపి నేత రామాంజనేయులు అన్నారు. విలేకురుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలుపై వైసిపిలోని ఆయావర్గాల నేతలు, మంత్రులు అసత్యాలు, అవాస్తవాలు చెబుతూ, జగన్ మెప్పుకోసం సొంతజాతి ఉనికికే ప్రమాదం కలిగిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలను ఉద్ధరిస్తే దానిపై దళిత, ప్రజాసంఘాలతో బహిరంగచర్చ నిర్వహించి వాస్తవాలు తేల్చడానికి తానుసిద్ధమని, అధికారపార్టీ అందుకు సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. "ఎస్సీఎస్టీసబ్ ప్లాన్ పై అవాస్తవాలు, అసత్యాలు చెబుతూ, వైసీపీలోని దళిత, గిరిజననేతలు, మంత్రులు ఆయావర్గాల భవిష్యత్, భద్రతను దెబ్బతీస్తున్నారన్నారు. జనాభాలో 25శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీలకు కేటాయించే నిధుల విషయంలో మాయ మాటలు, కట్టుకథలు చెబుతూ, ఆయావర్గాల నోట్లో మట్టికొడుతున్నారని మండిపడ్డారు. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వబడ్జెట్ సరాసరిన ఏటా రూ.లక్షా40వేలకోట్లు. లక్షా40 వేల కోట్ల బడ్జెట్లో, చంద్రబాబు ఎస్సీలకు రూ.40,254కోట్లు, ఎస్టీలకు రూ.14వేలకోట్లు వెచ్చించారన్నారు. వైసిపి ప్రభుత్వ బడ్జెట్ రూ.2,29,000కోట్లు ఉందన్నారు. టిడిపి ప్రభుత్వంలో సామాన్యులు, పేద మధ్య తరగతి వారికి, మరీముఖ్యంగా దళిత, గిరిజనులకు విరివిగా జీవనోపాధి లభించేదన్నారు. జగన్ వచ్చాక పరిస్థితి తలకిందులైందన్నారు. ధరలు పెరిగాయి. ట్యాక్స్ లు, పన్నుల భారం పెరిగింది. ఉపాధిలేక ఎస్సీఎస్టీల ఆదాయం మాత్రం దారుణంగా తగ్గిపోయిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైసిపి ప్రభుత్వం 2019-20లో ఎస్సీలకు కేటాయించిన నిధులు రూ.10,068కోట్లు. ఆ మొత్తంలో ఖర్చుపెట్టింది కేవలం రూ.6,957కోట్లు మాత్రమే అన్నారు. జగన్ ఎస్సీ ఎస్టీలను ఉద్ధరించేవాడయితే, చంద్రబాబు వారికోసం ప్రత్యేకంగా అమలుచేసిన 28పథకాల్ని ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు. జగన్ ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాడంటున్న వైసిపి దళిత నేతలు, 28పథకాల రద్దుపై జగన్‌ను ఎందుకు నిలదీయరు? చంద్రబాబు ఎస్సీలకు ఇన్నోవాకార్లు, పవర్ ట్రాక్టర్ల వంటివి ఇచ్చినప్పుడు, అప్పుడు వైసిపిలోఉన్న నాయకులే, అప్పుడు థ్యాంక్యూ సీఎం అంటూ రోడ్లపై తిరిగింది నిజంకాదా? అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించి, ఎస్సీ, ఎస్టీలకు జగన్ చేస్తున్న అన్యాయంపై గళమెత్తుదాం. అవసరమైతే దళిత, గిరిజన సంఘాలతో బహిరంగచర్చలు జరిపి న్యాయం జరిగేలా ప్రభుత్వాన్ని నిలదీద్దామన్నారు.

# యువగళం పాదయాత్ర విజయవంతం కావాలి



జనవరి 27 వ తారీఖున కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు 400 రోజులు లోకేష్ బాబు చేస్తున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని పశ్చిమగోదావరి జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాతూరి రామ్ ప్రసాద్ చౌదరి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు మండలం మౌంజీపాడు గ్రామంలో రైతులు వ్యవసాయ క్షేత్రంలో విన్నూతముగ యువగళం పోస్టరును తెలుగుదేశం, తెలుగురైతు జెండాలను చేతబూని విన్నూతముగ లోకేష్ బాబుకి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మౌంజీపాడు, ఉమామహేశ్వరం గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు నెక్కలపూడి శ్రీరామమూర్తి,మద్దుకూరి రామకృష్ణ గ్రామ ఉపసర్పంచ్ ఆలపాటి రామకృష్ణ రైతులు దమ్మలపాటి ధర్మారావు, దనుకొండ శివశంకర్,రాయల కిషోర్,మల్లిపూడి బాలయ్య పాల్గొన్నారు.



# కొల్లేరులో జోరుగా తవ్వకాలు

కొల్లేరు అభయ అరణ్యంలో అక్రమ తవ్వకాలు అటవీ శాఖ అధికారులు ఆధ్వర్యంలో సాగుతున్నాయి. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో కొల్లేరు అభయ అరణ్యంలో అక్రమ బోధితో పాటు, అక్రమ చెరువు సుమారు 20 ఎకరాలలో భారీ స్థాయిలో జరుగుతున్నాయని అభయారణ్యం ప్రేమికులు తెలిపారు. కైకలూరు బీట్ గార్డు, డి.ఆర్వోలకు తెలియజేసిన తమకు ఏమీ పట్టనట్టు గా వదిలేశారు. కొల్లేరును కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులే ఈ విధంగా చేస్తే పర్యావరణానికి, పక్షుల మనగుడికి ఇబ్బందిగా ఉంటుందని పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ డీఎఫ్ స్పందించి ఈ కొల్లేరులో అక్రమ్ బోధి చెరువు తవ్వకాలు నిలుపుదల చేయాలని కోరుకుంటున్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/


రాహుల్‌గాంధీ పాదయాత్ర వల్ల ఆ పార్టీకిగాని, ప్రజలకుగాని ప్రయోజనం ఏమీ ఉండబోదు. రాహుల్ ముందుగా తన పార్టీని చక్కదిద్దుకుంటే బాగుంటుంది.

- జేపీ నడ్డా , బిజేపి జాతీయ అధ్యక్షుడు



# అన్ని భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు

## ఈ-ఎస్‌సీఆర్ ప్రాజెక్టును ప్రారంభించిన చీఫ్ జస్టిస్



రిపబ్లిక్ డే నుంచి వివిధ భారతీయ షెడ్యూల్డ్ భాషల్లో సుప్రీంకోర్టు తీర్పులు అందించడం ప్రారంభించే సుప్రీంకోర్ట్ సర్వీస్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి వై చంద్రచూడ్ బుధవారం ప్రారంభించారు. బెంచ్ సమావేశమైన వెంటనే సుప్రీంకోర్టు గురువారం నుంచి కొన్ని షెడ్యూల్డ్ భాషల్లో ఉచితంగా తీర్పులు అందుబాటులో ఉంచడానికి ఎలక్ట్రానిక్-సుప్రీం కోర్ట్ రిపోర్ట్స్ (ఈ-ఎస్‌సీఆర్) ప్రాజెక్ట్‌లోని భాగాన్ని అమలు చేస్తుందని న్యాయవాదులకు చెప్పారు. 'మా వద్ద ఈ-ఎస్‌సీఆర్ (ప్రాజెక్ట్) ఉంది. ఇది ఇప్పుడు దాదాపు 34,000 తీర్పులు, సాగే శోధన సౌకర్యాన్ని కలిగి ఉంది. మేము ఇప్పుడు ప్రాంతీయ భాషల్లో 1,091 తీర్పులు కలిగి ఉన్నాము. ఇవి రేపు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రారంభమవుతా'యని తెలిపారు. "మాకు ఒరియాలో 21, మరాఠీలో 14, అస్సామీలో నాలుగు, కన్నడలో 17, మలయాళంలో 29, నేపాలీలో మూడు, పంజాబీలో నాలుగు, ఇప్పటికే తమిళంలో 52, తెలుగులో 28, ఉర్దూలో మూడున్నా'యని ఆయన చెప్పారు. అన్ని షెడ్యూల్డ్ భాషల్లో తీర్పులు అందించే లక్ష్యంతో సుప్రీంకోర్టు ఉందని సీజేఐ తెలిపారు.రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో అస్సామీ, బెంగాలీ, గుజరాతీ, హిందీ, కన్నడ, కశ్మీరీ, కొంకణి, మలయాళం, మణిపురి, మరాఠీ, నేపాలీ, ఒరియా, పంజాబీ, సంస్కృతం, సింధీ, తమిళం, తెలుగు, ఉర్దూ, బోడోతో పాటు సంతాలి, మైథిలి, డోగ్రీ, వంటి 22 భాషలున్నాయి. ఈ-ఎస్‌సీఆర్ ప్రాజెక్ట్‌లో భాగంగా తీర్పులు సుప్రీంకోర్టు వెబ్‌సైట్, దాని మొబైల్ యాప్, నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) తీర్పు పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. న్యాయవాదులు, న్యాయ విద్యార్థులు, సామాన్య ప్రజలకు సుమారు 34,000 తీర్పులను ఉచితంగా యాక్సెస్ చేయడానికి ఎలక్ట్రానిక్ సుప్రీం కోర్ట్ రిపోర్ట్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నట్లు జనవరి రెండున అత్యున్నత న్యాయస్థానం ప్రకటించింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులకు అందుబాటులో ఉన్న ఉచిత సేవ. యువ జూనియర్లు చెల్లించాల్సిన అవసరం లేదు.

## పార్టీ పదవులకు అనిల్ రాజీనామా

న్యూఢిల్లీ: 2002 గుజరాత్ అల్లర్లపై వివాదాస్పద బీబీసీ డాక్యుమెంటరీకి వ్యతిరేకంగా చేసిన ట్వీట్‌పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడంతో కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ కుమారుడు అనిల్ కే ఆంటోనీ బుధవారం కాంగ్రెస్ పదవులకు రాజీనామా చేశారు. ట్విట్టర్‌లో ఆయన మాట్లాడుతూ, పార్టీ కోసం తానెంతో కృషిచేశానని, ఇప్పుడు పార్టీలో విలువివ్వడం లేదని ఆయన పేర్కొన్నారు తానుచేసిన ట్వీట్‌ను ఉపసంహరించుకోవాలని అసహనంతో పిలుపునిస్తున్నారని, అందుకు తాను నిరాకరించడంతో తనపై ద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారని ఆయన ఆరోపించారు అందుకే పార్టీలోని పదవులన్నింటికీ రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు.

## 'గోద్రా' అనంతర అల్లర్ల కేసులో 22 మంది నిందితులను నిర్దోషులుగా కోర్టు తీర్పు

గోద్రా అనంతర అల్లర్ల కేసులో 17 హత్యలకు సంబంధించిన 22 మంది నిందితులను గుజరాత్ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. నిందితులకు వ్యతిరేకంగా ప్రాసిక్యూషన్ తగినంత సాక్ష్యాలను సేకరించలేకపోయింది. గుజరాత్‌లోని పంచ మహల్ జిల్లాలోని హలోల్ పట్టణంలోని కోర్టు 22 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ఇద్దరు పిల్లలు సహా మైనారిటీ వర్గానికి చెందిన 17 మంది సభ్యులను చంపినందుకు నిందితులుగా ఉన్నారు. ప్రాసిక్యూషన్ ప్రకారం, బాధితులను 2002 ఫిబ్రవరి 28న చంపి, సాక్ష్యాలు నాశనం చేయాలనే ఉద్దేశంతో వారి మృతదేహాలను దహనం చేశారు. అడిషనల్ సెషన్స్ జడ్జి హర్ష్ త్రివేది కోర్టు మంగళవారం మొత్తం 22 మంది నిందితులను నిర్దోషులుగా విడుదల చేసింది. వీరిలో ఎనిమిది మంది కేసు పెండింగ్‌లో ఉన్నప్పుడు మరణించారని డిఫెన్స్ లాయర్ గోపాల్‌సింగ్ సోలంకి తెలిపారు.

## మిత్ర పథకం త్వరలో ప్రారంభం

ప్రభుత్వం త్వరలో స్మారక మిత్ర పథకం పునరుద్ధరించిన సంస్కరణను ప్రారంభించనుంది. దీని కింద సాంస్కృతిక మంత్రిత్వ శాఖ 1,000 ఏఎస్ఐ స్మారక చిహ్నాల నిర్వహణ కోసం ప్రైవేట్ పరిశ్రమలతో భాగస్వామ్యాన్ని కోరుకుంటోంది. ఇతర కార్యకలాపాలతో పాటు లైట్ సౌండ్ షోలను నిర్వహిస్తుందని బుధవారం ఒక ఉన్నతాధికారి తెలిపారు. కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ, 'అజాదీ కా అమృత్ మహోత్సవ్' ముగిసే సమయానికి పునరుద్ధరించిన మాన్యుమెంట్ మిత్ర పథకం కింద 500 సైట్‌లకు భాగస్వాములతో అవగాహన ఒప్పందా లు కుదుర్చుకోవాల లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## నిరసనలతో షారూఖ్ పఠాన్ షో రద్దు

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో థియేటర్లలో విడుదలైన షారూఖ్ ఖాన్ నటించిన 'పఠాన్' సినిమా నిరసనల కారణంగా మార్నింగ్ షోలు రద్దయ్యాయి. "బేషరం రంగ్" అనే పాట హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందని పేర్కొంటూ ఈ చిత్రాన్ని వ్యతిరేకిస్తున్నాయి. హిందూ జాగరణ్ మంచ్ కార్యకర్తలు చిత్రానికి వ్యతిరేకంగా ఇక్కడి సప్నా-సంగీత సినిమా హాలులో కాషాయ జెండాలు చూపించి, హనుమాన్ చాలీసా పఠించారని, వారిలో కొందరి వద్ద కర్రలు కూడా ఉన్నాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కొంతమంది ఆందోళనకారులు థియేటర్‌లోకి ప్రవేశించి ప్రేక్షకులను బయటకు వెళ్లాలని కోరారు.




అంతేకాకుండా బజరంగ్ దళ్ కార్యకర్తలు కూడా నగరంలోని కస్తూర్ సినిమా హాల్ వద్ద 'పఠాన్'కు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు.

## భారత్- ఈజిప్ట్ అలీన విధానంపై దృష్టి

న్యూఢిల్లీ: భారత్ రిపబ్లిక్ దినోత్సవాలకు ముఖ్య అతిథిగా పాల్గొనేందుకు ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతాహ్ ఎల్-సిసి మంగళవారం ఢిల్లీ చేరుకున్నారు. భారత్‌లో ఆయన నాలుగు రోజులు పర్యటిస్తారు. రిపబ్లిక్ డే పరేడ్‌కు ముఖ్య అతిథిగా ఆహ్వానించబడిన మొదటి ఈజిప్టు నాయకుడు సిసి. ఈ పర్యటనలో ఇరు పక్షాలు అలీనయుగంపై దృష్టి పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఎయిర్ ఇండియాకు మళ్లీ జరిమానా

న్యూఢిల్లీ: డిసెంబరులో ప్యారిస్ నుంచి ఢిల్లీకి వెళ్లే విమానంలో రెండు సంఘటనలను వివరించడంలో విఫలమైనందుకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఎయిర్ ఇండియాకు పది లక్షల రూపాయల జరిమానా విధించింది. ఇందులో తాగిన ప్రయాణికుడు సీటుపై మూత్ర విసర్జన చేయడంతో పాటు మరో ఘటన ధూమపానం కూడా ఉన్నాయి. ఐదు రోజుల్లో ఎయిర్‌లైన్స్‌పై విధించిన రెండో ఆర్థిక జరిమానా ఇది.


## ఫాస్టాగ్ టోల్ వసూళ్లలో 46 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ: స్టేట్ హైవే టోల్ ప్లాజాలు సహా ఫీజు ప్లాజాలపై ఫాస్టాగ్ ద్వారా మొత్తం టోల్ వసూలు 2021లో 34,778 కోట్ల నుంచి 2022లో 50,855 కోట్ల రూపాయలకు పెరిగిందని రోడ్డు రవాణా అండ్ రహదారుల మంత్రిత్వ శాఖ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 'ఫాస్టాగ్ ద్వారా ఎలక్ట్రానిక్ టోల్ కలెక్షన్ (ఈటీసీ) గత కొన్ని సంవత్సరాలుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. 2022 క్యాలెండర్ సంవత్సరంలో స్టేట్ హైవే ఫీజు ప్లాజాలు సహా ఫీజు ప్లాజాలపై ఫాస్టాగ్ ద్వారా మొత్తం టోల్ కలెక్షన్ రూ. 50,855 కోట్లు. ఇది సుమారుగా 46 శాతం పెరిగింది. 2021లో 34,778 కోట్లని మంత్రిత్వ శాఖ తెలిపింది.

## భవనం కూలి ఇద్దరు సజీవ సమాధి

లక్నో: లక్నోలో మంగళవారం సాయంత్రం భవనం కూలడంతో ఇద్దరు సజీవసమాధి అయ్యారని భావిస్తున్నారు. కూలిన భవనం శిథిలాల నుంచి మరో 16మందిని కాపాడారు. మరో ఇద్దరు ఇంకా చిక్కుకున్నట్లు సీనియర్ అధికారి అన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి వారం రోజుల్లో నివేదిక సమర్పించేందుకు కమిటీని ఏర్పాటు చేయాలని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశించినప్పటికీ, వారి ఆచూకీ కోసం సమన్వయంతో కూడిన బహుళ ఏజెన్సీ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది.

నిన్న విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా ప్రజలకు తలెత్తిన అసౌకర్యానికి ప్రభుత్వం తరపున విచారం వ్యక్తం చేస్తున్నాను. విద్యుత్ వైఫల్యానికి గల కారణాలపై విచారణ జరుగుతోంది. - షెహబాజ్, పాక్ ప్రధాని



# డబ్లిన్‌లో లోకేష్ జన్మదిన వేడుకలు



తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు టీడీపీ ఐర్లాండ్ విభాగం సభ్యులు ఆధ్వర్యంలో రాజధాని డబ్లిన్‌లో ఘనంగా జరిగాయి. ముందుగా టీడీపీ ఐర్లాండ్ విభాగం సభ్యులు జ్యోతి ప్రజ్వలన చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం లోకేష్ జన్మదినం సందర్భంగా, రాష్ట్ర మంత్రిగా అయన రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. తరువాత కేక్ కట్ చేశారు. అనంతరం ఉన్నత చదువుల కోసం యూరప్‌లోని వివిధ దేశాల నుండి వచ్చి తెలుగుదేశం పార్టీ ఐర్లాండ్ విభాగం ద్వారా యూరప్‌లోని వివిధ దేశాలలో ఉన్నత ఉద్యోగాలు పొందిన వారు ఐర్లాండ్ టీడీపీ విభాగం ద్వారా పొందిన సహాయ సహకారాల గురించి తమ అనుభూతులను పంచుకున్నారు. లోకేష్ త్వరలో చేపట్టబోయే సుదీర్ఘ పాదయాత్ర యువగళం ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యి తెలుగుదేశం పార్టీని విజయతీరాలకు చేర్చాలని కోరుకుంటూ ధృడమైన ఆశాభావం వ్యక్తం చేసి పాదయాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించి యువగళం వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వందల మంది ఐర్లాండ్ విభాగం సభ్యులు మహిళలు, యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం డాక్టర్ కిషోర్ బాబు, కృష్ణ ప్రసాద్, నాగరాజు జూడ, ప్రముఖ్, కిషోర్ మాదల, శివ బాబు, రంగా గల్లా, కోటేంద్ర, శ్రీనివాస్ పుట్టా, లక్ష్మి శ్రీనివాస్, భరత్ భాష్యం, రామ్ వంగవోలు,శ్రీకర్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.



## న్యూజిలాండ్ ప్రధానిగా క్రిస్ హిప్‌కిన్స్ ప్రమాణం

న్యూజిలాండ్ ప్రధాన మంత్రి క్రిస్ హిప్‌కిన్స్ వెల్లింగ్టన్‌లోని ప్రభుత్వ గృహంలో బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. గత వారం జసిందా ఆర్డెర్న్ ఊహించని విధంగా రాజీనామా చేయడంతో క్రిస్ హిప్కిన్స్ న్యూజిలాండ్ 41వ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఆర్థిక వ్యవస్థపై దృష్టి సారించి చక్కదిద్దుతానని హిప్కిన్స్ (44) వాగ్దానం చేశారు.

## లంకకు భారత్ హామీలు : ఐఎంఎఫ్ ధ్రువీకరణ

శ్రీలంక ఆర్థిక పునరుద్ధరణకు మద్దతుగా భారత్ రాతపూర్వక ఫైనాన్సింగ్ హామీని స్వీకరించినట్లు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ధ్రువీకరించింది. అయితే శ్రీలంక ఆరునెలల్లో పునర్నిర్మాణం సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేసింది. శ్రీలంక ప్రభుత్వ రుణాల స్థిరత్వాన్ని పునరుద్ధరించడానికి అనుగుణంగా ఫైనాన్సింగ్/రుణ ఉపశమనాన్ని అందించడానికి కట్టుబడి ఉన్నామని ధ్రువీకరిస్తూ ఐఎంఎఫ్ మేనేజ్‌మెంట్‌కు భారత్ హామీ ఇచ్చిన విషయాన్ని ఐఎంఎఫ్ ధ్రువీకరించింది.

## ఈతకెళ్లి ఇద్దరు భారతీయులు జలసమాధి

న్యూజిలాండ్‌లోని పిహా బీచ్‌లో ఈత కొట్టేందుకు ప్రయత్నించిన ఇద్దరు భారతీయులు నీటిలో మునిగి జలసమాధయ్యారు. మృతులను 28 ఏళ్ల సౌరిన్ నయన్‌కుమార్ పటేల్, 31 ఏళ్ల అన్షుల్ షా రూమ్‌మేట్స్‌గా గుర్తించారు. పిహా బీచ్‌లోని అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో ఈత కొట్టడానికి ప్రయత్నించి వారు మరణించారు. విషాదం జరగడానికి ముందు గత వారం నార్త్ ఐలాండ్‌లోని బీచ్‌లో కేవలం 30 నిమిషాలు గడిపినట్లు ది న్యూజిలాండ్ హెరాల్డ్ వార్తాపత్రిక తెలిపింది. వార్తా సంస్థ సమాచారం ప్రకారం, వారికి ఈతరాదని వారి కుటుంబాలు తెలిపాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన వారిద్దరూ ఆక్లాండ్‌లో రూమ్‌మేట్స్‌గా ఉన్నారు. చనిపోయిన ఇద్దరు వ్యక్తుల స్నేహితుడు హిరేన్ పటేల్ మాట్లాడుతూ, మరో స్నేహితుడు అపూర్వ్ మోదీ కూడా అక్కడే నీటిలో ఉన్నారని చెప్పారు. పటేల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్. అతను గత ఏడాది ఆగస్టులో న్యూజిలాండ్‌కు వచ్చాడు. షా గ్యాస్ స్టేషన్‌లో క్యాషియర్‌గా పనిచేసి నవంబర్‌లో ఇక్కడికి వచ్చాడు.

## ఉక్రెయిన్‌లో పాలనా యంత్రాంగం ప్రక్షాళన

గతేడాది రష్యా దండయాత్ర తర్వాత ఉక్రెయిన్ పాలనా యంత్రాంగంలో పెద్దయెత్తున ప్రక్షాళన చేపట్టింది. యుద్ధభూమిలోని ఐదు ప్రావిన్సుల గవర్నర్లను, ఇతర సీనియర్ అధికారులను తొలగించింది. మిత్రదేశాలు జర్మనీ తయారు చేసిన భారీ ట్యాంకులను ఉక్రెయిన్‌కు పంపవచ్చా లేదా అనేదానిపై దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న నిర్ణయం చివరకు మంగళవారం బెర్లిన్‌కు చేరుకుంది. పోలాండ్ అధికారికంగా తన అభ్యర్థనను పంపినట్లు తెలిపింది. మంగళవారం రాజీనామా చేసిన లేదా తొలగించిన డజనుకు పైగా సీనియర్ ఉక్రెయిన్ అధికారుల్లో కైవ్, సుమీ, డ్నిప్రోపెట్రోవ్స్క్, ఖేర్సన్, జపోరిజ్జియా ప్రాంతాల గవర్నర్‌లున్నారు. మొత్తం ఐదు ప్రాంతాలు గత సంవత్సరంలో ప్రధాన యుద్ధభూమిగా ఉన్నాయి. వాటి గవర్నర్లకు అసాధారణంగా ఉన్నత జాతీయ స్థాయిని అందిస్తాయి. ఒక డిప్యూటీ డిఫెన్స్ మినిస్టర్, ఒక డిప్యూటీ ప్రాసిక్యూటర్, ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ ఆఫీసు డిప్యూటీ హెడ్, ప్రాంతీయ అభివృద్ధికి బాధ్యులైన ఇద్దరు డిప్యూటీ మంత్రులు ఈ ఉద్వాసన జాబితాలో ఉన్నారు.

## కుటుంబంపై లేఆఫ్‌ల ప్రభావం: బైడెన్ అంగీకారం



గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్ వంటి దిగ్గజ టెక్ కంపెనీల భారీ తొలగింపుల మధ్య ఉద్యోగం కోల్పోయే ప్రభావం ఆయా కుటుంబాలపై పడే ప్రభావాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్వయంగా అర్థం చేసుకున్నారని వైట్ హౌస్ తెలిపింది. వేలాది మంది భారతీయ-అమెరికన్ ఐటీ నిపుణులను నిరుద్యోగులుగా మార్చాయి. జనవరి 20న గూగుల్ ప్రపంచవ్యాప్తంగా 12వేల ఉద్యోగాలను తొలగించింది. ప్రపంచ ఆర్థిక మాంద్యం మధ్య సిబ్బందిని భారీగా తగ్గించిన దిగ్గజాల్లో మైక్రోసాఫ్ట్, ఫేస్‌బుక్, అమెజాన్ ఉన్నాయి. గత వారం మైక్రోసాఫ్ట్ 10,000 ఉద్యోగాల (ఐదు శాతం) కోతలను ప్రకటించింది.

## ఇమ్రాన్ పార్టీ నేత ఫవాద్ చౌదరి అరెస్టు

పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ చీఫ్ ఇమ్రాన్ ఖాన్‌ను అరెస్టు చేసేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని విమర్శించిన కొద్దిసేపటికే పీటీఐ నాయకుడు ఫవాద్ చౌదరిని బుధవారం లాహోర్‌లో అరెస్టు చేశారు. ఈ అరెస్టును పలువురు పీటీఐ నేతలు ఖండించారు. ప్రస్తుతం పాకిస్థాన్ చట్టవిరుద్ధమైన రాజ్యంగా మారిందని వారు విమర్శించారు.

## ఇస్లామిక్ స్టేట్‌తో పోరుకు చైనా డ్రోన్‌లు: తాలిబన్లు

ఆఫ్ఘన్‌లో ఒకవైపు శీతాకాలం చలికి ప్రజలు చనిపోతుండగా మరోవైపు తీవ్ర పేదరికంలో కొట్టుమిట్టాడుతుండగా, తాలిబాన్ పాలన ఆయుధాల కొనుగోలుకు పరిమిత ఆర్థిక సహాయంతో నరకయాతన పడుతోంది. కాగా, ఇస్లామిక్ స్టేట్‌పై యుద్ధం కోసం చైనా నుంచి బ్లోఫిష్ డ్రోన్‌లను తాలిబాన్ కొనుగోలు చేయనుంది. ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ల పాలన ఆఫ్ఘన్ ప్రజలకు మానవతా సహాయంగా యునైటెడ్ స్టేట్స్ అమెరికా పంపిన నిధులతో డ్రోన్లు కొనుగోలు చేయాలనుకుంటోంది. విద్యుత్ రాయితీ ఇవ్వడం లేదా ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధి కోసం డబ్బు ఉపయోగించకుండా చైనా నుంచి డ్రోన్లను కొనుగోలు చేయడానికి తాలిబన్ ఉపయోగించనుందని సమాచారం. అల్ ఖైదాతో తాలిబన్ సంబంధాలను పరిగణనలోకి తీసుకుంటే, తాలిబన్ ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి డ్రోన్‌లు అవసరమని చైనా చేసిన ప్రకటనతో అమెరికా విశ్వాసం చూపకూడదు.

# యువత

చైతన్యరథం
https://www.telugudesam.org/

> జీవితంలో విజయం సాధించాలంటే కఠోర శ్రమ, నిజాయితీ ఒక్కటే సరిపోదు. దీర్ఘకాలిక విజేత అవ్వాలంటే మాట్లాడే నైపుణ్యాలు కూడా ఎంతో అవసరం. అందరితో కలిసేలా ఉండడం కూడా ఓ నైపుణ్యమే అని మరవొద్దు.



హెల్ప్ డెస్క్

## చలిలోనూ ప్రయాణం సాఫీగా సాగాలంటే..

బండి లేకుండా కుర్రాళ్లకి రోజు ముందుకెళ్లదు. ఆ బండికేమో ఈ చలికాలం అంటే వణుకు. తరచూ మొరాయిస్తుంది. ప్రయాణం సాఫీగా సాగాలంటే శీతాకాలంలో మనకి స్వెటర్లు, జాకెట్లు ఎంత అవసరమో ద్విచక్రవాహనాలకూ కవర్లు అంతే. ముఖ్యంగా వాహనాలు బయట పెట్టినప్పుడు కవర్లతో కప్పి ఉంచాలి. లేదంటే స్టార్టింగ్ సమస్యలొస్తాయి. ఇంజిన్, ఇతర విభాగాలు.. బిగుసుకుపోతాయి. చలికాలంలో టైర్లలో గాలి తగ్గిపోతుంటుంది. పొగమంచు కురుస్తున్న సమయంలో టైర్లు రోడ్డుపై జారిపోతుంటాయి. దూర ప్రయాణాల్లో టైర్ ప్రెషర్‌ని తప్పకుండా పరీక్షిస్తుండాలి. ఈ సమయంలో రేడియేటర్ బిగుసుకుపోయే సమస్య వస్తుంటుంది. విరుగుడుగా యాంటీ ఫ్రీజ్‌లు ఉపయోగించాలి. కూలెంట్‌లు, యాంటీ ఫ్రీజ్‌లు కలిపిన ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి.

## మ్యాచింగ్ కలర్స్.. లుక్స్ అదుర్స్

మీ స్నేహితురాలు వేసుకున్న ఎరుపు రంగు డ్రెస్ వావ్ అనిపించేలా ఉండొచ్చు.. అలాగని మీరూ ఆ రంగునే ఎంచుకుంటే పొరపాటు.. ఎందుకంటే.. శరీర ఛాయను బట్టి దుస్తుల రంగుల్ని ప్రయత్నించినప్పుడే అందంగా, ఆకట్టుకునేలా కనిపిస్తారు. మీరు తెలుపు, పసిడి ఛాయ అయితే మీకు ముదురు రంగులు అంటే.. నీలం, ఆకుపచ్చ, డార్క్‌రెడ్ చక్కగా నప్పుతాయి. మెరిసే షిమ్మర్ దుస్తులూ బాగుంటాయి. వాటికి జతగా లేత గులాబీ రంగు లిప్‌స్టిక్, దానిపైకి గ్లిట్టర్ జెల్ ప్రయత్నిస్తే.. మీకిక తిరుగుండదు. చామనఛాయలో ఉన్నవారికి ఏ రంగులైనా బాగుంటాయి. ముఖ్యంగా గోల్డ్, గులాబీ, పండు ఎరుపు, వంగపువ్వు, ఊదా, నీలం, నలుపు రంగులు.. అయితే ఇలాంటివారు ముఖానికి వేసుకునే మేకప్ విషయంలో ఎంత పరిమితంగా ఉంటే అంత మంచిది. ఇలాంటివారు మెరుపుల జోలికి వెళ్లకపోవడమే మంచిది. కాస్త రంగు తక్కువ ఉన్నాం కాబట్టి అదనపు హంగులు జత చేస్తే అందంగా కనిపించేయవచ్చు నుకుంటారు చాలామంది. కానీ అది పొరపాటు. ఇలాంటివారు లేత రంగుల్ని ప్రయత్నించాలి. చర్మాన్ని మెరిపించేలా వెండి, రాగి, టెర్రకోట.. నగల్ని ఎంచుకుంటే ఇంకా ప్రత్యేకంగా కనిపిస్తారు.



# చదువు

ఇండియన్ నేవీ ఎస్ఎస్‌సీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అధికారిక వైబ్‌సైట్ https://www.joinindiannavy.gov.in/ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఎల్ఐసీలో ఏఏఓ కొలువులు



ముంబయి
ప్రధాన కేంద్రంగా ఉన్న లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) ఆఫ్ ఇండియా తాజాగా ఉద్యోగ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం 300 అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరలిస్ట్) ఖాళీలను భర్తీ చేయనుంది. ఏదైనా డిగ్రీ పాసైనవారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఏఏఓగా ఎంపికై, శిక్షణ పూర్తిచేసుకుంటే గ్రామీణ ప్రాంతాల్లోని ఎల్ఐసీ శాఖల్లో నియమించవచ్చు. అభ్యర్థులు కనీసం మూడేళ్లపాటు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయాలి. నియమితులైన అభ్యర్థులకు ఏడాదిపాటు ప్రొబేషన్ ఉంటుంది. దీన్ని రెండేళ్లకు కూడా పెంచొచ్చు. ఉద్యోగంలో చేరడానికి ముందు నాలుగేళ్లపాటు పనిచేస్తామని గ్యారంటీ బాండ్ రాయాలి. రోజువారీ కార్యకలాపాల నిర్వహణలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లేదా విభాగాధికారికి ఏఏఓలు అన్ని విధాలుగా సహాయపడగలగాలి. డిపార్ట్‌మెంట్ హెడ్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి. ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలి. ఖాతాదారులు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సహాయ, సహకారాలను అందించగలగాలి. కొత్త పథకాలను ప్రవేశపెట్టడానికి అవసరమైన పరిశోధనలు చేయగలిగే నైపుణ్యం, ఆసక్తి ఉండాలి. ప్రకటించిన మొత్తం 300 ఖాళీల్లో ఎస్సీ-50, ఎస్టీ-27, ఓబీసీ-84, ఈడబ్ల్యూఎస్-27, అన్‌రిజర్వ్‌డ్-112 కేటాయించారు. 01.01.2023 నాటికి అభ్యర్థుల వయసు 21-30 ఏళ్లు ఉండాలి. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీలకు 3 ఏళ్లు, పీడబ్ల్యూడీలకు 10 ఏళ్ల సడలింపు ఉంటుంది. అభ్యర్థుల ఎంపిక ప్రిలిమినరీ, మెయిన్ పరీక్ష, ఇంటర్వ్యూ అనే మూడు దశల్లో జరుగుతుంది.

హెల్ప్ డెస్క్

## ఇండియన్ నేవీలో 70 ఎస్ఎస్‌సీ ఆఫీసర్లు

ఇండియన్ నేవీ.. స్పెషల్ నేవల్ ఓరియంటేషన్ కోర్సు.. ఎస్ఎస్‌సీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. అర్హత:60 శాతం మార్కులతో 10, 12వ తరగతి ఉత్తీర్ణత. 10, 12వ తరగతిలో ఇంగ్లిష్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించాలి. బీఈ/ బీటెక్/ ఎంఈ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్/ సైబర్ సెక్యూరిటీ/ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ నెట్‌వర్కింగ్/ కంప్యూటర్ సిస్టమ్స్ అండ్ నెట్‌వర్కింగ్/ డేటా ఎనలిటిక్స్/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)/ బీసీఏ/ బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ)/ ఎంసీఏ ఉత్తీర్ణత. ఎంపిక: అకడమిక్ మెరిట్ ద్వారా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూలతో తీసుకుంటారు. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: 05.02.2023.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

"ఆర్ఆర్ఆర్ చిత్రీకరణ వేళ ఎన్టీఆర్, రామ్ చరణ్‌ను నేను పెట్టిన టార్చర్‌కు వారిద్దరినీ క్షమాపణలు కోరుతున్నా. చాన్స్ దొరికితే వాళ్లిద్దరినీ మరోసారి ఆడుకోవడానికి నేను రెడీ. ఆస్కార్‌కు మరొక్క అడుగుదూరంలో ఉన్నాం. థాంక్యూ!" - రాజమౌళి





2

నైజాంలో టిల్లు 2 పంపిణీ హక్కులకు సంబంధించి రూ.9 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు ఫిలింనగర్‌లో జోరుగా చర్చ నడుస్తోంది.




## చిన్ననాటి స్నేహితుడితో ప్రేమలో కీర్తి సురేష్?

వరుస సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది కీర్తి సురేశ్. ఈ ముద్దుగుమ్మ పెళ్లికి సంబంధించిన వార్తలు నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. తన చిన్ననాటి స్నేహితుడితో ఆమె ప్రేమలో ఉందని, 13 ఏళ్ల నుంచి వీరిద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నారని ఆ కథనాల సారాంశం. కీర్తి పెళ్లి గురించి పలుమార్లు ప్రచారం జరిగింది. కోలీవుడ్ మ్యూజిక్ కంపోజర్‌తో ప్రేమలో ఉన్నట్లు వార్తలొచ్చాయి. అవి తప్పుడు ప్రచారాలని ఆమె కుటుంబ సభ్యులు కొట్టిపారేశారు. ఆ తర్వాత ఓ వ్యాపారవేత్తతో వివాహం కుదిరినట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల కూడా ఓ స్టార్ హీరో విషయంలో ఆమె పేరును జత చేస్తూ పలు ఆంగ్ల పత్రికల్లో వార్తలు దర్శనమిస్తున్నాయి. తాజాగా మరోసారి కీర్తి ప్రేమ గురించి వార్తలు రావడంతో ఆ వ్యక్తి ఎవరో తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో మొదలైంది. అయితే ఇలాంటి వార్తలపై కీర్తి ఇప్పటి వరకూ స్పందించలేదు.



## ఆస్కార్‌కు 'నాటునాటు' నామినేట్: రాజమౌళి ఎమోషనల్ పోస్ట్

రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని 'నాటు నాటు' పాట ఆస్కార్ అవార్డుకు నామినేట్ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా రాజమౌళి స్పందించారు. ఈ మేరకు ఎమోషనల్ పోస్ట్ చేశారు. 'తన సినిమాలో 'నాటు నాటు' సాంగ్ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ జక్కన్న పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి, డాన్స్ కొరియోగ్రాఫర్ ప్రేమ్‌రక్షిత్ మాస్టర్‌కి, పాట రాసిన చంద్రబోస్‌కి, బీజీఎంలో సహకరించిన భైరవకి, కంగ్రాచ్యులేషన్స్ తెలుపుతూ ఎమోషనల్ ట్వీట్ చేశారు. ఈ పాట ఈ స్థాయికి రావడానికి ప్రధాన కారణాలు ఎన్టీఆర్, రామ్ చరణ్ మధ్య సమన్వయం, స్టైల్ అంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ తొలి టీ20 మ్యాచ్ జనవరి 27న జరగనుంది.




## వన్డేల్లోనూ అగ్రస్థానంలో టీమ్‌ఇండియా

ఇప్పటికే ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న టీమ్‌ఇండియా వన్డేల్లోనూ నంబర్‌వన్ అయింది. న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేయడంతో.. ప్రపంచ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను వెనక్కి నెట్టి అగ్రస్థానాన్ని సొంతం చేసుకుంది. ఆస్ట్రేలియాతో జరగనున్న నాలుగు టెస్టుల సిరీస్‌ను 2-0 అంతకంటే మెరుగ్గా గెలిస్తే మూడు ఫార్మాట్లలోనూ ఏకకాలంలో భారత్ నంబర్‌వన్‌గా ఉంటుంది.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్
(సా.7.00 నుంచి)

# సొంతగడ్డపై జైత్రయాత్ర భారత్ ఖాతాలో మరో క్లీన్‌స్వీప్

సొంతగడ్డపై భారత్ జైత్రయాత్ర కంటిన్యూ అవుతోంది. వరుస సిరీస్ విజయాలతో టీమిండియా దూసుకుపోతోంది. ఇప్పటికే న్యూజిలాండ్ తో వన్డే సిరీస్ ను కైవసం చేసుకున్న భారత జట్టు.. తాజాగా మూడో వన్డేలోనూ గ్రాండ్ విక్టరీ కొట్టింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్ ను క్లీన్ స్వీప్ చేసింది. ఇండోర్ వేదికగా జరిగిన మూడో వన్డేలోనూ భారత్ గెలుపొందింది. 90 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కివీస్ ఓపెనర్ కాన్వే (138) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకుండా పోయింది. కివీస్ కు ఓటమి తప్పలేదు. 386 పరుగుల భారీ టార్గెట్ తో బరిలోకి దిగిన న్యూజిలాండ్..41.2 ఓవర్లలో 295 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కివీస్ ఓపెనర్ కాన్వే క్రీజులోకి వచ్చింది మొదలు దూకుడుగా ఆడాడు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. బౌండరీల వర్షం కురిపించాడు. ఈ క్రమంలో సెంచరీతో కదం తొక్కాడు. కానీ, జట్టుని మాత్రం గెలిపించలేకపోయాడు. కాన్వే 100 బంతుల్లోనే 138 పరుగులు చేసి ఔటయ్యాడు. ఈ సిరీస్ ఆద్యంతం కివీస్ బౌలింగ్ పై భారత్ బ్యాట్స్ మెన్ ఆధిపత్యం కనిపించింది. భారత బ్యాటర్లు కివీస్ బౌలర్లను ఉతికారేశారు. తొలి రెండు వన్డేలు ఓడి సిరీస్ చేజార్చుకున్న న్యూజిలాండ్ జట్టు.. ఆఖరి మ్యాచ్ లోనైనా గెలిచి పరువు దక్కించుకుందామని భావించింది. కానీ టీమిండియా భారీ స్కోరు బాదడంతో కివీస్ ఆశలు నెరవేరలేదు. ముచ్చటగా భారత్ కు మూడో విజయం. కివీస్ కు మూడో పరాజయం తప్పలేదు.



చైతన్యరథం



> తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారభమవుతుంది. తెలుగుదేశం పార్టీ స్థాపన నాటి ఎన్టీఆర్ స్ఫూర్తిని, చంద్రబాబు నాయుడు తలపెట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని గడప గడపకూ వివరించాలన్నదే మా లక్ష్యం.
>
> - కాసాని జ్ఞానేశ్వర్, టిటిడిపి అధ్యక్షుడు

LISTEN WATCH

# హైదరాబాద్‌లో 'యువగళం' కోలాహలం

**తల్లిదండ్రులకు ప్రణమిల్లి యాత్రకు బయలుదేరిన లోకేష్**
**తిలకం దిద్ది హారతి ఇచ్చి యాత్రకు సాగనంపిన నారా బ్రాహ్మణి**
**ఆశీస్సులు అందజేసిన నందమూరి బాలకృష్ణ, వసుంధర**
**కుటుంబ సభ్యుల మధ్య జూబ్లీహిల్స్ నివాసంలో ఉద్విగ్న వాతావరణం**
**జూబ్లీహిల్స్ నివాసం నుంచి ఎన్టిఆర్ ఘాట్ వరకు బైక్ ర్యాలీ**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 'యువగళం' పేరుతో చేపట్టనున్న 400 రోజులు, 4,000 కి.మీ.ల పాదయాత్రకు హైదరాబాద్ నుంచి బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసం వద్ద, టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ వద్ద, ఎన్టిఆర్ ఘాట్ పరిసరాల్లో కోలాహల వాతావరణం నెలకొంది. హైదరాబాద్ (జూబ్లీహిల్స్)లోని నారా లోకేష్ ఇంటి వద్ద నుంచి ఎన్టీఆర్ ఘాట్, శంషాబాద్ ఎయిర్ పోర్టు వరకు తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీని నిర్వహించారు. తప్పెట్ల మోతలు, టపాసులు, జానపద కోలాటాలతో సందడిగా బైక్ ర్యాలీ జరిపారు. తన నివాసం వద్ద హాజరైన నాయకులు, కార్యకర్తలతో కరచాలనం చేశారు. పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్టీఆర్ భవన్ వద్ద ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు టపాసులను కాల్చి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఎన్టీఆర్ ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావుకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. తెలుగుదేశం వర్థిల్లాలి ఎన్టిఆర్ అమర్ రహే, చంద్రబాబు నాయకత్వం వర్థిల్లాలి, నారా లోకేష్ పాదయాత్ర విజయవంతంకావాలి, యువగళం ప్రతిధ్వనించాలి, సైకో పోవాలి - సైకిల్ రావాలి నినాదాలతో బైక్ ర్యాలీ, ఎన్టిఆర్ ఘాట్ పరిసరాలు మార్మోగాయి. పాదయాత్రకు బయలుదేరే ముందు తల్లిదండ్రులు నారా చంద్రబాబు నాయుడు, భువనేశ్వరిల పాదాలకు నమస్కారం చేసి వారి ఆశీర్వాదం పొందారు. అత్తమామలు నందమూరి బాలకృష్ణ, వసుంధరలకు పాదాభివందనం చేసి ఆశీస్సులు పొందారు. లోకేష్ ధర్మపత్ని నారా బ్రాహ్మణి తిలకం దిద్ది, హారతి ఇచ్చి పాదయాత్రకు సాగనంపారు. తల్లి భువనేశ్వరిని, తండ్రి చంద్రబాబు నాయుడును, కుమారుడు దేవాన్ష్‌ను ఆలింగనం చేసుకుని యాత్రకు బయలుదేరిన సందర్భంగా నివాసంలో ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఈ యాత్ర సందర్భంగా అన్ని వర్గాల ప్రజలతో మమేకం కావాలని స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మార్గాన్వేషణ జరపాలని, బాధిత ప్రజానీకానికి అండగా ఉండాలని, పాదయాత్ర విజయవంతం కావాలని చంద్రబాబు, భువనేశ్వరమ్మ ఆశీర్వదించి సుదీర్ఘ పాదయాత్రకు లోకేష్‌ను సాగనంపారు. ఈ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర పార్టీ సమన్వయకర్త కంభంపాటి రామమోహన్ రావు, టి.జ్యోత్స్న, కాట్రగడ్డ ప్రసూన, షకీలా రెడ్డి, పొగాకు జయరామ్ చందర్, పర్లపల్లి రవీందర్, పి.సాయిబాబా, బొల్లారపు శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ టీడీపీ నాయకులు ఎం.ఎ. షరీఫ్, బుద్దా వెంకన్న, దామరచర్ల జనార్ధన్, కేశినేని చిన్ని, జి.వి. రెడ్డి, సైకం శ్రీనివాస్ రెడ్డి,జకీవుల్లా, పొత్తూరు రామరాజు, మర్రి ప్రసాద్, సయ్యద్ మొసిన్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.













## యువగళం ప్రచార గీతాన్ని ఆవిష్కరించిన దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు

**- సింగపూర్ టీడీపీ ఫోరమ్ సభ్యులకు ప్రశంస**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేస్తూ సింగపూర్ టీడీపీ ఫోరమ్ సభ్యులు వట్టికుంట శేషగిరి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రచార గీతాన్ని రూపొందించారు. అందుకు సంబంధించిన టీజర్ ను సినీ దర్శకేంద్రులు కోవెలమూడి రాఘవేంద్రరావు ఆవిష్కరించారు. యువగళం పేరిట సింగపూర్ టీడీపీ సభ్యులు రూపొందించిన టీజర్ విడుదల చేయడం సంతోషంగా ఉందని, ఈ పాట మంచి ప్రాచుర్యం పొందాలని రాఘవేంద్రరావు ఆకాంక్షించారు. గీతాన్ని రూపొందించిన సభ్యుల్ని ఆయన ప్రశంసించారు.

## నేడు టీఆర్ఎస్ నుంచి టిడిపిలో చేరనున్న నాయకులు

టిటిడిపి రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం పలువురు నాయకులు టీఆర్ఎస్ నుంచి టిడిపిలో చేరనున్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నాయకులు మెట్టుకాడి శ్రీనివాస అధ్వర్యంలో దేవరకద్ర, జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరనున్నారు. తెలుగుదేశం రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానిస్తారు.

## యువగళం విజయవంతం కోసం నేడు కీసరలో ప్రత్యేక పూజలు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ నెల 27 వ తేదీ నుంచి తలపెట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మేడ్చల్ నియోజకవర్గ టిడిపి నాయకులు ఆకాక్షించారు. తెలుగు ప్రజల కొస పాదయాత్ర తలపెట్టిన లోకేష్ పాదయాత్రకు ఏవిధమైన ఆకాంటలు రాకుండా కీసర రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రతేక పూజలు అర్చనలు, పాలాభిషేకాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మేడ్చెల్ నియోజకవర్గం పరిధిలోని టీటీడీపి నాయకులు ఐదు మండలాల అధ్యక్షులు, మున్సిపాలిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనున్నారు. అనంతరం వారంతా కుప్పం బయలుదేరనున్నట్టు చెప్పారు. కార్యకర్తలు నాయకులు ఎన్టీఆర్ అభిమానులు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొని ఈయొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## 'రిపబ్లిక్ డే' శుభాకాంక్షలు తెలిపిన టిటిడిపి నేతలు

రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, తెలుగువారందరికీ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర రెడ్డి, అరవింద్ కుమార్ గౌడ్, బక్కని నర్సింహులు శుభాకాంక్షలు తెలిపారు. "ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలతో ప్రపంచానికే తలమానికమైన మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పర్వదినం రిపబ్లిక్ డే.. ఈ శుభ సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలను స్మరించుకోవడం, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించడం మన విద్యుక్త ధర్మం.

రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాపాడుకోవడం మనందరి బాధ్యత. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం, మనదేశ గౌరవం ఇనుమడింప చేద్దామని" పిలుపునిచ్చారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/

# ప్రజల కోసం ప్రజాక్షేత్రంలోకి







టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేదీ నుంచి 400 రోజుల పాటు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టనున్నారు. దానిలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి బయలుదేరి వెళ్లారు. ప్రజల కోసం 400 రోజులపాటు పాదయాత్ర ద్వారా ప్రజాక్షేత్రంలోకి వెళుతున్న లోకేష్ తల్లిదండ్రులు, అత్తమామలు, కుటుంబ సభ్యుల ఆశీస్సులు తీసుకొని బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఉద్విగ్నభరిత వాతావరణం నెలకొంది.



































